# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 12 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 70/ పేజీలు : 8 / వెల : రూ.5/-




రేషన్ కార్డులలో కీలక మార్పులకు తెలంగాణ సర్కార్ సిద్ధం..



## ఒంటిమిట్టలో శ్రీకోదండరాముడి కల్యాణం..

### పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- కల్యాణోత్సవం నిర్వహణకు తితిదే, జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది
- 52 ఎకరాల విస్తీర్ణంలో కల్యాణ వేదికను ఏర్పాటు చేశారు..
- ఈ వేదికకు ఎదురుగా రెండు వైపులా భక్తులు కూర్చోవడానికి 147 గ్యాలరీలు సిద్ధం చేశారు
- భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు 13 భారీ ఎల్ఈడీ తెరలు అమర్చారు

..2వ పేజీలో

**ఒంటిమిట్ట :** వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు ఒంటిమిట్టకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణం చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. కల్యాణోత్సవం నిర్వహణకు తితిదే, జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 52 ఎకరాల విస్తీర్ణంలో కల్యాణ వేదికను ఏర్పాటు



## ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ..

- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలి
- ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలి
- ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష
- హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలి
- ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం

**హైదరాబాద్:** రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపైనా సమీక్షించిన సీఎం.. ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇందుకోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మెట్రో రెండో దశ ప్రతిపాదనలు, కేంద్రం అనుమతులపైనా సమీక్షించిన సీఎం.. ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు.

## తెదేపాకు మొదటి నుంచీ వెన్నెముక..

# బీసీ వర్గాలే..!!

తనతో పాటు ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నాం

- బీసీలకు కార్పొరేషన్లు పెట్టి ఆయా వర్గాలకు మేలు చేస్తున్నాం..
- ఎన్టీఆర్ హయాంలో బీసీ గురుకులాలు వచ్చాయి..
- విదేశాల్లో చదువుకునే వారికి రూ.15లక్షల సాయం అందిస్తున్నాం
- సివిల్స్, గ్రూప్స్ రాసేవారికి అండగా ఉన్నాం..
- అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం
- బ్యాచ్‌కు 500 మందికి చొప్పున శిక్షణ ఇస్తాం
- ఆదరణ-3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తాం
- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం
- నేతన్నలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం..
- ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50వేలు ఇస్తాం
- ఎస్సీల ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ మంజూరు చేస్తున్నాం
- తెదేపా వచ్చాకే వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగింది
- కోర్టు సమస్యలు పరిష్కరించి త్వరలోనే చింతలపూడి పూర్తి చేస్తాం
- మే నెల నుంచి రైతులకు విడతల వారీగా రూ.20వేలు అందిస్తాం
- వైకాపా హయాంలో ప్రజలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదు
- తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది
- అర్హులందరికీ స్థలం ఇచ్చి ఇళ్లు కట్టాకే మళ్లీ ఓట్లు అడుగుతాం : సీఎం చంద్రబాబు



**ఆగిరిపల్లి :** తెదేపాకు మొదటి నుంచీ వెన్నెముక బీసీ వర్గాలేనని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తనతో పాటు ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో బీసీ వర్గాలతో నిర్వహించిన ప్రజావేదికలో సీఎం మాట్లాడారు. "బీసీలకు కార్పొరేషన్లు పెట్టి ఆయా వర్గాలకు మేలు చేస్తున్నాం. ఎన్టీఆర్ హయాంలో బీసీ గురుకులాలు వచ్చాయి. విదేశాల్లో చదువుకునే వారికి రూ.15లక్షల సాయం అందిస్తున్నాం. సివిల్స్, గ్రూప్స్ రాసేవారికి అండగా ఉన్నాం. అమరావతిలో సివిల్స్ కోచింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం. బ్యాచ్‌కు 500 మందికి చొప్పున శిక్షణ ఇస్తాం. ఆదరణ-3 కింద ఏటా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేస్తాం. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. నేతన్నలకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. ఇల్లు కట్టుకునే వెనుకబడిన వర్గాలకు అదనంగా రూ.50వేలు ఇస్తాం. ఎస్సీల ఇళ్లకు ఉచితంగా సోలార్ ప్యానల్స్ మంజూరు చేస్తున్నాం"అని చంద్రబాబు వివరించారు. "త్వరలో బీసీ సంరక్షణ చట్టం తీసుకొస్తాం. తెదేపా వచ్చాకే వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగింది. ఉద్యోగాల్లో 33, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించాం. జిల్లాల వారీగా బీసీ భవన్లకు శ్రీకారం చుట్టాం. మా ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత.. వెనుకబడిన వర్గాల సంక్షేమమే. అమరావతిలో సివిల్స్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు ఇస్తున్నాం. ఈ ఏడాది లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యం. త్వరలోనే అందరికీ తల్లికి వందనం ఇస్తాం. రైతులకు అండగా ఉంటాం.. వాణిజ్య పంటలను ప్రోత్సహిస్తాం. కోర్టు సమస్యలు పరిష్కరించి త్వరలోనే చింతలపూడి పూర్తి చేస్తాం. మే నెల నుంచి రైతులకు విడతల వారీగా రూ.20వేలు అందిస్తాం. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననం చేస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది. తప్పులు చేసేవారి పట్ల చండశాసనుడిగా ఉంటా. వైకాపా హయాంలో ప్రజలు స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదు. తప్పు చేసిన వారిని శిక్షించే బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది. అర్హులందరికీ స్థలం ఇచ్చి ఇళ్లు కట్టాకే మళ్లీ ఓట్లు అడుగుతాం" అని చంద్రబాబు అన్నారు.

## మరోసారి పొత్తు..


# పొడిచింది..!!

### తమిళనాట అన్నాడీఎంకే..భాజపా మళ్లీ దోస్తీ..

కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమిళనాడులో పర్యటించిన వేళ కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది.

సెప్టెంబర్‌లో భాజపా సారథ్యంలోని ఎన్డీయే నుంచి అన్నాడీఎంకే వైదొలగింది. అప్పటి రాజకీయ పరిణామాల నేపథ్యంలో పలు అంశాలపై ఇరు పార్టీల నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి కొనసాగడంతో ఎన్డీయే, భాజపాతో సంబంధాలను అన్నాడీఎంకే తెంచుకుంది. తాజాగా వచ్చే ఎన్నికల్లో ఇరు పార్టీలూ కలిసిపోటీ చేసేందుకు

- తమిళనాడులో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది
- అన్నాడీఎంకే, భాజపా మధ్య మరోసారి పొత్తు కుదిరింది
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేతో కలిసి పోటీ చేస్తాం
- పళనిస్వామి సారథ్యంలోనే ఎన్నికలకు వెళ్తాం..
- ఆ ఎన్నికల్లో భాజపా నాలుగు స్థానాలు గెలుచుకుంది
- తాజాగా వచ్చే ఎన్నికల్లో ఇరు పార్టీలూ కలిసిపోటీ చేసేందుకు సిద్ధమయ్యాయి
- అవసరమైతే.. కనీస ఉమ్మడి కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తాం
- ఈ పొత్తు కోసం అన్నాడీఎంకే ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదు
- ఆ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో తమ పార్టీ జోక్యం చేసుకోబోదన్నారు
- ఈ పొత్తు ఎన్‌డీఏకు, అన్నాడీఎంకేకు మేలు చేస్తుందని విశ్వాసం వ్యక్తం
- సీట్ల కేటాయింపు, తదితర అంశాలను తర్వాత నిర్ణయిస్తాం : అమిత్ షా



**చెన్నై:** తమిళనాడులో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీఎంకే, భాజపా మధ్య మరోసారి పొత్తు కుదిరింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్న నేపథ్యంలో ఈ రెండు పార్టీల పొత్తుపై అమిత్ షా ప్రకటన చేశారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేతో కలిసి పోటీ చేస్తామని వెల్లడించారు. తమిళనాడు పర్యటనలో ఉన్న అమిత్ షా.. అన్నాడీఎంకే చీఫ్, మాజీ సీఎం పళనిస్వామి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో కలిసి చెన్నైలో మీడియా సమావేశంలో మాట్లాడారు. పళనిస్వామి సారథ్యంలోనే ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు జట్టుకట్టిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో భాజపా నాలుగు స్థానాలు గెలుచుకుంది. అయితే, 2023 సెప్టెంబర్‌లో... సిద్ధమయ్యాయి. అవసరమైతే.. కనీస ఉమ్మడి కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తామని అమిత్ షా తెలిపారు. 1998లో నాటి సీఎం జయలలిత నేతృత్వంలో భాజపా, అన్నాడీఎంకే కూటమిగా ఏర్పాటైనప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో భారీ విజయం సాధించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ పొత్తు కోసం అన్నాడీఎంకే ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని

..2వ పేజీలో



## ఒంటిమిట్ట కోదండరాముడికి...

# స్వర్ణ కిరీటాలు బహూకరణ

ఒంటిమిట్ట కోదండరామయ్యకు పెన్నా సిమెంట్స్ అధినేత ప్రతాప్ రెడ్డి స్వర్ణ కిరీటాలను బహూకరించారు. రూ.6.60 కోట్ల విలువైన 7 కిలోల బంగారంతో సీతారామలక్ష్మణులకు మూడు కిరీటాలను తయారు చేయించారు. వీటిని ఆలయంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావుకు అందజేశారు. అనంతరం కిరీటాలకు ప్రత్యేక పూజలు చేయించి స్వామివార్ల మూలమూర్తులకు అలంకరించారు.

## ఆ బాధ, ఆవేదనే.. నాలో కసిని పెంచింది

: నారా లోకేశ్



మంగళగిరిలో నాలుగో రోజు 'మన ఇల్లు- మన లోకేశ్' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని రత్నాల చెరువు, మహానాడు గ్రామాలకు చెందిన 1,030 పేద

..2వ పేజీలో

# రేషన్ కార్డులలో కీలక మార్పులకు తెలంగాణ సర్కార్ సిద్ధం..

## క్లారిటీ ఇచ్చిన మంత్రి ఉత్తమ్!

**రేషన్ కార్డులలో కీలక మార్పులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. బీపీఎల్ వర్గాలకు మూడు రంగుల కార్డులు, ఏపీఎల్ వర్గాలకు ఆకుపచ్చ రంగు రేషన్ కార్డులు జారీ చేయనున్నట్టు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొత్త కార్డుల ముద్రణ కోసం ఇప్పటికే టెండర్లు పిలిచామని, త్వరలో వాటిని అందజేస్తామని తెలిపారు.**

రేషన్ కార్డులలో కీలక మార్పులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. బీపీఎల్ వర్గాలకు మూడు రంగుల కార్డులు, ఏపీఎల్ వర్గాలకు ఆకుపచ్చ రంగు రేషన్ కార్డులు జారీ చేయనున్నట్టు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొత్త కార్డుల ముద్రణ కోసం ఇప్పటికే టెండర్లు పిలిచామని, త్వరలో వాటిని అందజేస్తామని తెలిపారు. తెలంగాణ జనాభాలో 84 శాతం మంది సన్న బియ్యం పొందుతున్నారని పేర్కొన్న ఉత్తమ్, ఇది దేశంలోనే ఓ కీలక కార్యక్రమంగా నిలిచిందన్నారు. కేంద్రం మనిషికి నెలకు 5 కిలోల దొడ్డు బియ్యం ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా ఇస్తోందని



స్పష్టం చేశారు. ఇందుకోసం రూ.13 వేల కోట్ల మేర ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు ఇచ్చిన బియ్యం 80-90 శాతం పక్కదారి పట్టిందని, కానీ ప్రస్తుతం సరఫరా అవుతున్న సన్న బియ్యం వంద శాతం సద్వినియోగం అవుతోందని మంత్రి చెప్పారు. పేదలకు రూ.40 విలువ చేసే బియ్యం ఉచితంగా అందించడమంటే అది ఒక సామాజిక బాధ్యతగా ప్రభుత్వం చూస్తోందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

**వడ్ల సేకరణకు 8,209 కేంద్రాలు..** రాష్ట్రంలో ఇప్పటివరకు 2,573 వడ్ల సేకరణ కేంద్రాలు తెరిచామని, మొత్తం 8,209 కేంద్రాల ఏర్పాటు లక్ష్యంగా ఉన్నట్టు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. తేమ శాతం 17 దాటిన ధాన్యం కొనుగోలు చేయబోమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీకి 30 లక్షల టన్నుల ధాన్యం సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు.

**రేషన్ కార్డ్ కొత్త దరఖాస్తుల వేగవంతం...** ప్రస్తుతం రాష్ట్రంలో 2.81 కోట్ల మందికి రేషన్ బియ్యం అందుతోందని మంత్రి తెలిపారు. కొత్త దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తైతే ఈ సంఖ్య 3.10 కోట్లకు చేరే అవకాశం ఉందని వెల్లడించారు. ఎన్నికల కమిషన్ అనుమతి లేని కారణంగా హైదరాబాద్‌లో తాత్కాలికంగా పంపిణీ ఆపినట్టు తెలిపారు. ఎన్నికల తర్వాత మళ్లీ ప్రారంభిస్తామని చెప్పారు.

# మరోసారి పొత్తు.. పొడిచింది..!!

**(మొదటిపేజీ తరువాయి)** అమిత్ షా తెలిపారు. ఆ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో తమ పార్టీ జోక్యం చేసుకోబోదన్నారు. ఈ పొత్తు ఎన్‌డీఏకు, అన్నాడీఎంకేకు మేలు చేస్తుందని



విశ్వాసం వ్యక్తం చేశారు. సీట్ల కేటాయింపు, తదితర అంశాలను తర్వాత నిర్ణయిస్తామన్నారు. తమిళనాడులో డీఎంకే అసలైన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సనాతన ధర్మం, త్రిభాషా విధానం వంటి అంశాలను తెరపైకి తీసుకొస్తోందని అమిత్ షా విమర్శించారు.

# ఒంటిమిట్టలో శ్రీకోదండరాముడి కల్యాణం..

**(మొదటిపేజీ తరువాయి)** చేశారు. ఈ వేదికకు ఎదురుగా రెండు వైపులా భక్తులు కూర్చోవడానికి 147 గ్యాలరీలు సిద్ధం చేశారు. భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు 13 భారీ ఎల్ఈడీ తెరలు అమర్చారు.

## భూమన కరుణాకర్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలే..

# శ్రీవారి భక్తులు నమ్మొద్దు: భానుప్రకాష్‌రెడ్డి

**తిరుపతి (భవానీనగర్):** సోషల్ మీడియా వేదికగా తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని భాజపా నేత, తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి ఆరోపించారు. ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎస్వీ గోశాలపై దుష్ప్రచారం చేయడం దారుణమన్నారు. ఈ మేరకు తిరుపతిలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో భానుప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. “ఎస్వీ గోశాలలో వంద గోవులు బక్కచిక్కి, మృత్యువాత పడ్డాయని చేసిన ఆరోపణలు వాస్తవం కాదు. శ్రీవారి భక్తులు ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మొద్దు. గోశాలలో గోవులన్నీ సురక్షితంగా ఉన్నాయి. కరుణాకర్ రెడ్డి గోశాలకు వస్తే చూపించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. రాజకీయ నిరుద్యోగిగా ఉన్న కరుణాకర్ రెడ్డి ఏదో ఒక విధంగా కూటమి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని, ప్రజల్లో మాపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి చెప్పిన అబద్ధాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఐదేళ్ల వైకాపా పాలనలో ధార్మిక క్షేత్రమైన తిరుమలను ధనార్జన క్షేత్రంగా మార్చేశారు” అని విమర్శించారు.

## ఆ బాధ, ఆవేదనే.. నాలో...

# కసిని పెంచింది: నారా లోకేశ్



**(మొదటిపేజీ తరువాయి)** కుటుంబాలకు శాశ్వత ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రి లోకేశ్ మంగళగిరి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. “కొన్ని నిర్ణయాలు మన జీవితాలను మార్చేస్తాయి. 2019లో నేను ఒక నిర్ణయం తీసుకున్నా. అదే మంగళగిరి నియోజకవర్గంలో పోటీ చేయాలి అని. వాస్తవంగా నాకు మంగళగిరి ప్రజలతో పెద్దగా పరిచయం లేదు” అంటూ మంత్రి చెప్పారు

## ఇక్కడ అమ్మవారిని దర్శిస్తే రాజకీయాల్లో

# విజయం లభిస్తుందట..

### తాంత్రిక విద్యలకు కేంద్రం..

**బగ్లాముఖి ఆలయం భారతదేశంలోని హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లాలో బంఖండిలో ఉంది. బాగ్లాముఖి హిందూ మతంలో దశమహావిద్యలలో ఒకరైన శక్తివంతమైన దేవత. అమ్మవారికి పసుపు అంటే ఇష్టం. కనుక ఇక్కడ అమ్మవారిని పీతాంబరీ అని కూడా పిలుస్తారు. అమ్మవారు బంగారు సింహాసనంపై కూర్చుని ఉంటుంది. సింహాసనం వివిధ రత్నాలతో అలంకరించబడి ఉంటుంది. అమ్మవారు మూడు కళ్ళు ఉన్నాయి. ఇవి ఆమె భక్తుడికి జ్ఞానాన్ని ఇవ్వగలదని సూచిస్తాయి.**

ఈ రోజు మనం భక్తితో పాటు తంత్ర శక్తికి కేంద్రంగా పరిగణించబడే ఒక ఆలయం గురించి తెలుసుకుందాం. ఈ ఆలయం హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రాలో ఉంది. ఇక్కడ అమ్మవారిని బగ్లాముఖి అని అంటారు. ఈ ఆలయం దశమహావిద్యలలో ఎనిమిదవ రూపమైన బగ్లముఖి



అమ్మవారికి అంకితం చేయబడింది. ఇక్కడ అమ్మావారిని పీతాంబరి అని కూడా పిలుస్తారు. ఈ ఆలయం పాండవులతో సంబంధం కలిగి ఉందని నమ్ముతారు. బగ్లాముఖి ఆలయం దాని నమ్మకాల కారణంగా చాలా ప్రత్యేకమైనది. హిమాచల్ లోని ఈ ఆలయాన్ని పాండవులు స్థాపించారని.. ఈ ఆలయం మహాభారత కాలం నాటిదని.. పాండవుల మధ్యముడు గొప్ప విలుకాడు అర్జునుడు మొదట బగ్లముఖిని ఈ ప్రదేశంలో పూజించాడని నమ్ముతారు.

**ఆలయానికి సంబంధించి అనేక రహస్యాలు...** బగ్లాముఖి ఆలయాలతో అనేక రహస్యాలు ముడిపడి ఉన్నాయని నమ్మకం. ఇక్కడ వెలిసిన అమ్మవారు స్వయంగా వేలిసిందని నమ్మకం. ఇక్కడ దేవాలయాలు స్వయంగా కూడా స్వయం నిర్మితాలు. అందుకే ఇక్కడ ఉన్న విగ్రహాలు సజీవంగా కనిపిస్తాయి. ఈ ఆలయాల స్థాపనకు ఎటువంటి చారిత్రక ఆధారాలు లేవు అయితే వీటిని పాండవులు స్థాపించారని చెబుతారు. పాండవులు తమ వనవాస సమయంలో బగ్లాముఖి ఆలయాన్ని నిర్మించారు. శ్రీ కృష్ణుడు ఆపద సమయంలో బగ్లాముఖిని పూజించమని పాండవులకు సూచించాడు. బగ్లాముఖి అమ్మవారిని పూజించడం ద్వారా శత్రువులపై విజయం లభిస్తుంది. బగ్లాముఖి అమ్మవారిని పూజించడం వల్ల శత్రువులపై విజయం లభిస్తుందని నమ్ముతారు. ఇక్కడికి వచ్చే వారు కోర్టు వివాదాలలో కూడా గెలుస్తారు. అన్ని రకాల పోటీలలో కూడా విజయం సాధిస్తారు.

**కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారు...** బగ్లాముఖి అమ్మవారు తన భక్తులు కోరిన కోరికలను తీరుస్తుందని., వారికి శక్తిని, విజయాన్ని ఇస్తుందని భక్తులు నమ్ముతారు. అందుకే నాయకుల నుంచి నటుల వరకు అందరూ ఇక్కడ అమ్మవారికి పూజలు చేస్తారు. అంతేకాదు ఇక్కడ అమ్మవారి క్షేత్రం తంత్ర అభ్యాసకులకు పవిత్ర భూమి. బగ్లాముఖి ఆలయంలో పసుపు రంగు పూజా సామగ్రికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. బగ్లాముఖికి పసుపు రంగు అంటే చాలా ఇష్టం. అందుకే ఆలయానికి పసుపు రంగు వేస్తారు. ఆలయంలో పసుపు జెండాలు రెపరెపలాడుతు ఉంటాయి. భక్తులు కూడా పసుపు రంగు దుస్తులు ధరిస్తారు. ప్రసాదంగా పసుపు రంగు ఆహారాన్ని మాత్రమే నైవేద్యం పెడతారు.

**ఇక్కడ నిర్వహించే హవనము విఫలం కాదు...** ఇక్కడ నిర్వహించే హవనము ఎన్నటికీ విఫలం కాదని నమ్ముతారు. ఇక్కడ ఒక పెద్ద హవన కుండం ఉంది, అక్కడ హవనం ఏడాది పొడవునా కొనసాగుతుంది. ఈ ఆలయంలో ఒక పవిత్రమైన అగ్నిగుండం ఉంది, అక్కడ రాముడు తన వన వాస సమయంలో హవనాన్ని నిర్వహించాడని నమ్ముతారు. ఇది ఆలయ ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది. ఎందుకంటే ఇలా హవనం చేసిన శ్రీ రాముడికి బగ్లాముఖి దేవి దైవిక ఆశీర్వాదాలను, శక్తివంతమైన బ్రహ్మాస్త్రాన్ని రాముడికి ప్రసాదించిందని చెబుతారు.

**నోట్ :** ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు.

# 100 అడుగుల లోతున్న బావిలో నెమలి, తాచుపాము మధ్య బీకర ఫైట్

**జాతీయ పక్షి నెమలి, నల్లటి నాగుపాము మధ్య 100 లోతు ఉన్న బావిలో భీకర పోరు జరిగింది. వాటిని గమనించిన స్థానికులు.. రక్షించాలని నిర్ణయించారు. ముఖేశ్ అనే స్నేక్ క్యాచర్ తాళ్ల సాయంతో బావిలోకి దిగి.. ముందుగా పామును, తర్వాత నెమలిని బయటకు తీసుకొచ్చాడు.**

అదో 100 అడుగులు ఉన్న వ్యవసాయం బావి. ఎండాకాలం కావడంతో నీళ్లన్నీ ఎండిపోయాయి. ఆ బావిలో ఓ బ్లాక్ కోబ్రా చిక్కుకుపోయింది. నీటి కోసం వెళ్లిందో.. దారి తప్పిందో తెలియదు కానీ.. ఓ నెమలి కూడా ఆ బావిలో పడింది. దీంతో ముందు నుయ్యి.. వెనుక గొయ్యిగా మారింది వాటి పరిస్థితి. ప్రాణాలు నిలుపుకునేందుకు రెండు జీవులు విపరీతంగా పోట్లాడాయి. కాటు వేసి నెమలి ఉసురు తీయాలని పాము.. ముక్కుతో గాయపరిచి పామును



మట్టుబెట్టాలని నెమలి విజృంభించాయి. వాటి పోరాటాన్ని స్థానికులు గమనించారు. ఆ ప్రాంతంలో కోబ్రా మ్యాన్ అని పిలిచే స్నేక్ క్యాచర్ ముఖేష్ మాలికి సమాచారమిచ్చారు. అక్కడికి వచ్చిన ముఖేష్.. పామును, నెమలిని రెస్క్యూ చేయాలని డిసైడయ్యాడు. తాళ్ల సాయంతో 100 అడుగుల లోతున్న ఆ బావిలోకి దిగి ముందుగా పామును తర్వాత నెమలిని జాగ్రత్తగా పైకి తీసుకొచ్చాడు. తీవ్ర దప్పికతో ఉన్న నెమలికి నీరు పట్టించిన స్థానికులు.. ఆ రెండు జీవులను అటవీ సిబ్బందికి అప్పగించారు. రాజస్థాన్‌లోని బార్మర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది.

## తెలంగాణ టెట్ 2025

# నోటిఫికేషన్ విడుదల..

### ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం

ప్రభుత్వ టీచర్ కొలువులకు అర్హత సాధించేందుకు యేటా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహిస్తున్నసంగతి తెలిసిందే. ఈ క్రమంలో **2025-26** విద్యా సంవత్సరానికి టీజీ టెట్ **2025** జూన్ నోటిఫికేషన్‌ను శుక్రవారం (ఏప్రిల్ 11) విద్యాశాఖ విడుదల చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ప్రకటన జారీ చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా ఏప్రిల్ 11 నుంచే ప్రారంభమైనాయి..




**హైదరాబాద్:** తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీ టెట్ 2025 జూన్) 2025 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు విద్యాశాఖ ఏప్రిల్ 11 (శుక్రవారం) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా ఏప్రిల్ 11 నుంచే ప్రారంభమైనాయి. నేటి నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు విద్యాశాఖ ప్రకటనలో పేర్కొంది. ఇక టెట్ ఆన్‌లైన్ ఆధారిత కంప్యూటర్ బేస్డ్ పరీక్ష 2025 జూన్ 15 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ప్రకటన వెలువరించింది. టెట్‌కు సంబంధించిన వివరణాత్మక నోటిఫికేషన్, షెడ్యూల్ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెట్ పరీక్షలు రెండు పేపర్లకు అంటే.. పేపర్ 1, పేపర్ 2లకు జరుగుతాయన్న సంగతి తెలిసిందే. ఏదైనా ఒక పేపర్‌కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ.750 దరఖాస్తు సమయంలో చెల్లించవల్సి ఉంటుంది. ఇక రెండు పేపర్లు రాసేవారు రూ. 1000 ఫీజుగా చెల్లిస్తే సరిపోతుంది. కాగా ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని రేవంత్ సర్కార్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటన మేరకు ఈ ఏడాదికి తొలి విడత నిర్వహించవల్సిన టెట్ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేసి రేవంత్ ప్రభుత్వం మాట మీద నిలబడింది. డీఎడ్, బీఈడీ పూర్తి చేసిన నిరుద్యోగులతోపాటు కొత్తగా సర్వీస్ టీచర్లు కూడా టెట్‌కు హాజరవుతున్నారు. వీరికి పదోన్నతులు కావాలంటే వారంతా టెట్ తప్పనిసరిగా పాసై ఉండాలి. ఇక డీఎస్సీ రాసేందుకు డీఎడ్, బీఈడీ అభ్యర్థులు టెట్‌లో అర్హత సాధించి ఉండాలి. డీఎస్సీలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక నోటిఫికేషన్‌లో చెక్ చేసుకోవచ్చు.

# సెలవులకు తిరుమల వెళ్లాలనుకుంటున్నారా..

వేసవి రద్దీ దృష్ట్యా తిరుపతికి పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్లు ఏప్రిల్, మే నెలల్లో వారానికి రెండు చొప్పున నడపనున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి తిరుమల తిరుపతి వెళ్లే ప్రయాణికుల కోసం 32 ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. మే 23వ తేదీ వరకు ఈ స్పెషల్ ట్రైన్స్ వారానికి రెండు సార్లు అందుబాటులో ఉంటాయని రైల్వే అధికారులు ప్రకటించారు. చర్లపల్లి నుంచి 07017 నెంబరు గల రైలు శుక్ర ఆదివారాల్లో అందుబాటులో ఉంటుంది. ఇక తిరుపతి నుంచి 07018 నెంబరు గల రైలు శని, సోమవారాల్లో నడుస్తుంది. ఇది మల్కాజిగిరి, కాచిగూడ, మహబూబ్‌నగర్, జడ్చర్ల, డోన్, కడప, రేణిగుంట స్టేషన్లలో ఆగుతూ వెళ్తుంది. చర్లపల్లి నుంచి ఉదయం 9: 35 గంటలకు బయలుదేరుతుంది ఈ స్పెషల్ ట్రైన్. తిరుపతి నుంచి సాయంత్రం 4: 40 గంటలకు హైదరాబాద్ బయలుదేరుతుంది.

# పదో తరగతి అర్హతలో రైల్వేలో 9,970 ఉద్యోగాలు..

### రేపట్నుంచే దరఖాస్తులు ప్రారంభం




దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో భారీగా రైల్వో ఉద్యోగాల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) తాజాగా నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 9,970 అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్‌పీ) పోస్టులను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి రైల్వే శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన జారీ చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తులు రేపట్నుంచి (ఏప్రిల్ 12) ప్రారంభమవుతాయి. ఆసక్తి కలిగిన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘడ్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్డా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.. రైల్వే రీజియన్లలో ఈ పోస్టులను భర్తీ చేస్తారు.

**ఆర్ఆర్‌బీ జోన్ల వారీగా ఖాళీల వివరాలు..**

సెంట్రల్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 376
ఈస్ట్ సెంట్రల్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 700
ఈస్ట్ కోస్ట్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 1,461
ఈస్ట్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 868
నార్త్ ఈస్ట్రన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 100
నార్త్‌ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 125
నార్తన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 521
సౌత్ వెస్ట్రన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 679
సౌత్ సెంట్రల్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 989
సౌత్ ఈస్ట్‌సెంట్రల్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 568
సౌత్ ఈస్ట్రన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 921
సధరన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 510
వెస్ట్ సెంట్రల్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 759
వెస్ట్రన్ రైల్వేలో పోస్టుల సంఖ్య: 885
మెట్రో రైల్వే కోల్‌కతాలో పోస్టుల సంఖ్య: 225

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదో తరగతితో పాటు ఐటీఐ పూర్తి చేసి ఉండాలి. లేదా సంబంధిత విభాగంలో మూడేళ్ల ఇంజినీరింగ్‌లో డిప్లొమా లేదా ఇంజినీరింగ్ డిగ్రీ చేసి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి జులై 01,2025 నాటికి 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల చొప్పున వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలున్న వారు ఆన్‌లైన్ విధానంలో మే 11, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్, మైనారిటీ, ఈబీసీ అభ్యర్థులకు రూ.250, ఇతరులకు రూ.500 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఫస్ట్ స్టేజ్ సీబీటీ-1, సెకండ్ స్టేజ్ సీబీటీ-2, కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

**రాత పరీక్ష విధానం...**సీబీటీ 1 పరీక్ష మొత్తం 75 ప్రశ్నలకు 75 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రతి తప్పు సమాధానానికి నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. మ్యాథ్స్, మెంటల్ ఎబిలిటీ, జనరల్ సైన్స్, జనరల్ అవేర్‌నెస్ విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి. రాత పరీక్ష మొత్తం 60 నిమిషాలపాట జరుగుతుంది. ఇక సీబీటీ 2లో రెండు విభాగాలు ఉంటాయి. పార్ట్ ఏలో 90 నిమిషాల వ్యవధిలో మ్యాథ్స్, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, బేసిక్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాల నుంచి ఇచ్చే 100 ప్రశ్నలకు సమాధానాలు రాయవల్సి ఉంటుంది. పార్ట్ బి విభాగానికి 60 నిమిషాల వ్యవధిలో సంబంధిత ట్రేడ్ సిలబస్ నుంచి ఇచ్చే 75 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. దీనికి కూడా నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది.

# నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పిస్తాం

## సన్నబియ్యం తో భోజనం చేసిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే పాయం

**మణుగూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకు రాష్ట్రం మొత్తం పూర్తిస్థాయిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మణుగూరు మండలంలోని బొజ్జావారి గుంపు కూనవరం రోడ్డులోని ఎస్ టి కోయ తెగకు చెందిన వంక శివలక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యంతో తయారు చేసిన వంటకాలను ఆయన చవి చూశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి తన ఇంట్లో భోజనానికి రావడంతో ఆ కుటుంబానికి ఆ గ్రామంలోని ప్రజల ఆనందానికి అవధులు లేవని తమ గ్రామంలోని నిరుపేదలైన గిరిజన కుటుంబంలో భోజనం చేయడానికి వచ్చిన ఆయనకు సన్న బియ్యం తో పాటు పాయసం, పులిహోర, సేంద్రియ ఎరువులతో పండించిన తోటకూర పప్పు, గోంగూర చట్నీ మరియు ఇతర ఆహార పదార్థాలను వడ్డించారు. మంత్రి సంతోషంగా తనివి తీర భోజనము చేసిన



తర్వాత కుటుంబ సభ్యులను అభినందించి ఆయన మాట్లాడుతూ నిరుపేదలందరికీ ఆహార భద్రత కల్పించేలా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉగాది పండుగ నుంచి ప్రారంభించామని సన్న బియ్యం పంపిణీ వలన ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, చరిత్రాత్మకమైన ఘట్టంలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని, 80 శాతానికి పైబలుకు బడుగు బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ నిరుపేద ప్రజలు లబ్ది పొందుతున్నారని అన్నారు. అనంతరం వంక శివలక్ష్మి తన భర్త చనిపోయాడని కుటుంబ పోషణకు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని మంత్రి దృష్టికి తీసుకురాగా వారి కుటుంబానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**రావులపాలెం ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం రావులపాలెం తెలుగుదేశం పార్టీ క్యాంపు ఆఫీస్ వద్ద మండల తెలుగుదేశం



పార్టీ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు ఆధ్వర్యంలో ఆ మహనీయుడు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో కుల వ్యవస్థ ప్రాతిపదికన సమాజ గమనం ఉన్న సమయంలో అంటరానితనం కొన్ని కోట్ల మంది జీవితాల్లో అతి సామాన్యమైన విషయం గా ఉన్నప్పుడు ఒక వ్యక్తి అనగారిన వారి జీవితాలు అభివృద్ధి కోసం పోరాటం చేయడం దానివల్ల ఎదురయ్యే కష్టనష్టాలకు ఓర్చుకుని ముందుకు సాగడం అంత సులువైన విషయమేమీ కాదు సులభము కాదు. కానీ మహాత్మా పూలే చేసి చూపించాడు అందుకే ఈనాటికి మనకు జ్యోతిబాపూలే మనకు ఆరాధ్యుడయ్యాడు కొన్ని కోట్ల మంది గుండెల్లో నిలిచి ఉన్నాడు మహాత్మా అనే బిరుదు మన దేశంలో ఇద్దరు మాత్రమే ఉంది ఒకరు మహాత్మా గాంధీ ఇంకొకరు మన సమాజానికి పునాదిరాళ్లుగా నిలిచిన నిమ్న వర్గాలు ఉన్నతి కోసం పాటుపడిన వ్యక్తి మహాత్మజ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా NSS ఆధ్వర్యంలో ర్యాలీ

**రాయదుర్గం ఏప్రిల్ 11 సూర్య న్యూస్** రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల తో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ కళాశాల నుండి వినాయక కూడలి వరకు జరిగింది. వినాయక కూడలిలో మానవహారం ఏర్పడి అక్కడ స్థానిక కళాశాల ప్రధాన చార్యులు డాక్టర్ టి



విజయలక్ష్మి విద్యార్థులకు రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజ సమానత్వానికి చేసిన కృషిని కొనియాడడం జరిగింది, మన భారత రాజ్యాంగం గురించి కూడా విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి ఓ ఎర్రన్న, అక్కుల రెడ్డి, కళాశాల సీనియర్ అధ్యాపకులు కే వీరేష్, ఎస్ ఆదిల్ భాష, గంగాధర్, టి సి నరసింహులు, వెంకటేశులు, రూపవతి, అరుణమ్మ, ఓబులేష్ ఇతర అధ్యాపకులు ఇందులో పాల్గొనడం జరిగింది.

## పోలవరం ముంపు బాధిత గ్రామాలకు న్యాయం చేయండి

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేత

**బూర్గంపాడు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా బూర్గంపహాడ్ వచ్చిన సందర్భంగా గోదావరి ముంపు బాధిత గ్రామాలకు శాశ్వత పరిష్కారం చూపించాలని బూర్గంపహాడ్ వైపు గోదావరి సరిహద్దు ప్రాంతంలో కరకట్టలు నిర్మించాలని కే.వి రమణ , భూపల్లి నరసింహారావు, గూడూరి వెంకన్నలు వినతి పత్రం అందజేశారు. బూర్గంపహాడ్ మండలంలో



ఆంధ్రప్రదేశ్ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా గోదావరి ముంపు తీవ్రత పెరిగిందని వర్షం పడుతుందంటే రైతులు రైతు కూలీలు వ్యాపారస్తులు సాధారణ ప్రజానీకం వరద భయంతో గజగజ వనికే పరిస్థితి దాపురించిందని విచారం వ్యక్తం చేశారు. గోదావరి ముంపు తీవ్రత నుండి శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతూ గతంలో రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో 2013 భూ సేకరణ చట్టాన్ని అనుసరించి ముంపు బాధిత ప్రాంత ప్రజలకు సమగ్ర పరిహారం పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పి పి ఏ )నుండి ఇప్పించాలని , ఏజెన్సీ ప్రాంతాలలో పక్కా గృహాలు నిర్మించి తద్వారా శాశ్వత పరిష్కారం చూపించాలని పలు డిమాండ్ తో వినతి పత్రంలో పొందుపర్చారు. బూర్గంపాడు మండల కేంద్రంలో 2022 ఆగస్టు 19 నుండి 53 రోజులు కుల మతాలు రాజకీయా పార్టీలకతీతంగా రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందని మంత్రికి వివరిస్తూ ఆ సందర్భంలో తమరు దీక్షా శిబిరాన్ని సందర్శించి మీకు అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడి బాధితులకు పూర్తి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కావున న్యాయం చేయాలని వేడుకోవడం జరిగింది .అదేవిధంగా మండలంలో గోదావరి సరిహద్దు ప్రాంతం వెంబడి వరద తీవ్రత నుండి రక్షణగా కరకట్టలు నిర్మించాలని విజ్ఞప్తి చేశామని తెలియజేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు భూపల్లి నరసింహారావు, కె.వి రమణ , గూడూరి వెంకన్న, ఇరుగు ఈశ్వరరావు , హరి ప్రసాద్ , లక్కోజు విష్ణు తదితరులు ఉన్నారు.

## శ్రీ సీతారామ,లక్ష్మణులకు... రూ.6.60 కోట్ల స్వర్ణ కిరీటాలు

**కడప /ఒంటిమిట్ట ఏప్రిల్ 11 సూర్య న్యూస్** జిల్లా లోని ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయానికి సుమారు రూ.6.60 కోట్ల విలువైన మూడు వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను, పెన్నా సిమెంట్స్ అధినేత ప్రతాప్ రెడ్డి, రమేష్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం నాడు విరాళంగా అందించారు. రూ. దాదాపు 7 కేజీల బంగారంతో తయారు



చేసిన ఈ స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావులకు దాతలు అందించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కిరీటాలను శ్రీ సీతారామ లక్ష్మణుల మూలమూర్తులకు అలంకరించారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే 198వ జయంతి

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 11సూర్య న్యూస్** కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం( కెవిపిఎస్) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే 198 వ జయంతిని పురస్కరించుకొని పాత బస్టాండ్ అంబేద్కర్ భవనం వద్ద ఉన్న జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత సంఘం సీనియర్ నాయకులు



అయితా బత్తుల రామేశ్వరరావు, కెవిపిఎస్ సీనియర్ నాయకులు ఎం.రాజశేఖర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కే.ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత, గిరిజన, బలహీన వర్గాలు అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని పూలే సూచించారని ఆ సూచన ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనస్ఫూర్తిగా అంగీకరించారు. కనుకనే పూలే నాకు గురువు అని బాబాసాహెబ్ అన్నారని అన్నారు భారతజాతికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు పూలే1827 ఏప్రిల్ 11 మహారాష్ట్రలోని పూణే నగరంలో జన్మించారని అన్నారు. మాలి కులంలో పుట్టిన పూలే చిన్ననాటి నుంచి అగ్రవర్ణాల అహంకారానికి గురయ్యారని అన్నారు. సమాజంలో అసమానతలకు కుల వ్యవస్థ మూలమనే సత్యాన్ని ఆయన గ్రహించారని అన్నారు గిరిజన,బలహీన వర్గాలు,పేదవారిని చైతన్యం చేయుటకు పురుషులతోపాటు మహిళలను కూడా విద్యావంతులు కావాలని పూలే పిలుపునిచ్చారని సమసమాజ స్థాపనకు అణగారిన వర్గాల కోసం నిరంతరం పాటుపడిన మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి. సురేష్ కుమార్, కే. సింహాచలం కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కే. పద్మనాభం, బి. రవికుమార్, ఎన్ రాజు, దళిత సంఘాల నాయకులు రవి, రాపాక రాధాకృష్ణ, జె .వి.వి జిల్లా నాయకులు యు. సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కణేకల్ క్రాసింగ్ లోని విద్యానికేతన్ పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

**రాయదుర్గం ఏప్రిల్ 11 సూర్య న్యూస్** సామాజిక, ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిబాపూలే. కణేకల్ క్రాసింగ్ లోని విద్యానికేతన్ పాఠశాలలో జ్యోతిబాపూలే చిత్ర పటానికి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్ని అడ్డంకులు ఎదురైన అణగారిన వర్గాల



అభ్యున్నతి కోసం జీవితాన్ని దారపోసిన స్ఫూర్తిదాత సేవలను భావితరాలు గుర్తించుకోవాలి. దేశానికి తొలి మహాత్ముడిగా, సంఘ సంస్కర్తగా స్ఫూర్తిని రగిలించారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పునికిపుచ్చుకున్నారు. ఆయన బాటలో పయనిస్తూ. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం పి4 విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో కనీసం 20శాతం (30లక్షల) కుటుంబాలను పేదరికం నుండి గట్టెక్కించాలనే లక్ష్య సాధన దిశగా ముందుకు వెళుతు. సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న ధనవంతులు, దాతృత్వం కలిగిన వారి సాయంతో పేదలు సామాజికంగా,ఆర్థికంగా ఎదగడానికి ఉపకరించేలా ప్రోత్సాహిస్తున్నారు. పేదరిక నిర్మూలనకు ఇది ఓ చక్కటి ఆదర్శవంతమైన కార్యక్రమం అని అన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావ్ పూలే 198వ జయంతి

**బద్వేలు ఏప్రిల్ 11సూర్య న్యూస్** కడపజిల్లా బద్వేలు పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో శుక్రవారం మహాత్మ జ్యోతిరావ్ పూలే 198 వ జయంతిని పురస్కరించుకొని పూలే విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మెన్ బద్వేలు గురుమూర్తి,ఉత్సవ కమిటీ చైర్మెన్ యర్రగొల్ల గోపాల్సామి ఆధ్వర్యంలో పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు






వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ మహారాష్ట్ర లోని సతారా జిల్లా,కట్గూన్ గ్రామంలో పేద వ్యవసాయ కుటుంబంలో ఏప్రిల్ 11,1827 న జన్మించి, మిషనరీ స్కూలు లో విద్యాభ్యాసం చేసి విద్య ద్వారానే సమాజం చైతన్యం అభివృద్ధి సాధ్యమని,అసమానతలు రూపు మాపుతాయని నమ్మి విద్యకు దూరంగా వున్న అన్నివర్గాల ప్రజల విద్య కొరకు మరియు"సత్యసోధక్" సమాజాన్ని స్థాపించి సమసమాజ స్థాపనకు,ఎన్నో రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరచి,స్త్రీ విద్యాభివృద్ధి కొరకు భారతదేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను 1848 పూణేలో ఏర్పాటుచేసి "మహాత్మ"అనే బిరుదు పొంది, అలుపెరుగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. అనంతరం పూలే,సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర మరియు "మానస వికాసానికి మాటల ముత్యాలు" అను పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,పట్టణ అభివృద్ధి సొసైటి అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు,కోశాధికారి పాలేటి శ్రీనివాసులు రెడ్డి,సంఘమిత్ర చైతర్మెన్ సొద్దల పెంచలయ్య, జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు సుభాన్ బీ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ యాదవ్,ఆవాజ్ కమిటి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడు కుందనగుర్తి నాగప్ప కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విరుపాక్షి





**చిప్పగిరి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండలం కుందనగుర్తి గ్రామంలో వైకాపా సీనియర్ నాయకుడు నాగప్ప కుమారుడు వివాహ వేడుకలకు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి హాజరై నూతన దంపతులకు ఆశీర్వాదాన్ని అందించారు. అలాగే ఈ వివాహ వేడుకకు వైకాపా సీనియర్ నాయకుడు వైకుంఠం మల్లికా ర్జున చౌదరి, మాజీ జెడ్పిటిసి గుర్రం దేవేంద్రప్ప, వైకాపా కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్వే గిరి, గుంటకల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రభాకర్, దొల్లాపురం రాముడు, చంద్ర ,చిప్పగిరి సర్పంచ్ గోవిందరాజులు, అమర్, వైకుంఠం యూత్ సభ్యులు, పలు మండలాల కన్వీనర్లు మాజీ సొసైటీ చైర్మన్లు సొసైటీ సీఈఓ లు సర్పంచ్ ఎంపీటీసీలు పార్టీ అనుబంధ విభాగపు సభ్యులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో.... మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**గుంతకల్లు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** స్థానిక ఎస్.కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గుంతకల్లు నియోజకవర్గం ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మయ్య,పట్టణ టిడిపి అధ్యక్షులు బందారు ఆనంద్, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ, పట్టణ బిజెపి తరుపున కొలిమి రామాంజనేయులుగారు, ఏపీ స్టేట్ యాదవ్ సంగం డైరెక్టర్ అమ్మెట్ మస్తాన్ యాదవ్ , మహనీయుల సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ మాధవరావు మరియు పట్టణ ప్రముఖులు అధ్యాపక బృందం అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా నారాయణ స్వామి కళాశాల ఆవరణంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని, కళాశాల ప్రిన్సిపాల్ తో కలిసి పూలమాలతో అలంకరించి ఘన నివాళులు





అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో గుమ్మనూరు నారాయణ స్వామి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జీవిత చరిత్రను గురించి ఆయనను ఒక గొప్ప సంఘసంస్కర్తగా కొనియాడారు. డాక్టర్ మాధవరావు చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరిస్తూ, నారాయణ స్వామి మరియు ఇతర నాయకులు వారిని అభినందించారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజన పథకాన్ని విద్యార్థులు అనేక విధాలుగా కొనియాడారు.

సూర్య



## మహిళలకు ఆరాధ్యదైవం
# మహాత్మా జ్యోతిబాపూలే

**కర్నూలు ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** మహిళలకు ఆదర్శనీయులు జ్యోతిబా పూలే అని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి



అన్నారు. నంద్యాల జిల్లా డోన్ మండలం డోన్ పట్టణం నందలి మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల (బాలికల) నందు యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ,డోన్ మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే గారి198 వ జయంతి సందర్భంగా పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు విగ్రహాల దాత, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపల్ వసుంధర దేవి యస్సీ యస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మిడి లక్ష్మణ్ సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహిళల విద్య కొరకు పాటుపడిన మహోన్నతమైన మహనీయులు జ్యోతిబా పూలే అని ఆమె అన్నారు. తన భార్య అయిన సావిత్రిబాయిపూలే కు చదువు నేర్పించి ఆమెను ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది ఆమె ద్వారా మహిళలకు విద్యనందించి మహిళలను గౌరవించిన జ్యోతిరావుపూలే మహిళలకు ఆరాధ్యదైవం అని ఆమె తెలిపారు. మహిళలు, క్రింది కులాల వారు చదువుకుని విజ్ఞానవంతులు అయితేనే సామాజిక చైతన్యం కలుగుతుందని, సామాజిక చైతన్యం వచ్చినపుడే బహుజనులు అభివృద్ధి వైపు అడుగులు వేయగలరని పూలే ఆశించారని ఆమె అన్నారు. బహుజన కులాల అభివృద్ధి కోసం జీవితాన్ని అర్పించిన మహాత్మా జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28 వ తేదీన కన్నుమూశారు. ఆ మహనీయుల ఆలోచనలతో, వారి ఆశయాల కోసం బహుజనులు అందరూ ఏకమై కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ అధ్యక్షురాలు భారతమ్మ, కర్నూలు జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ,నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, గుత్తి మండల అధ్యక్షురాలు సుంకమ్మ, షేకున్ బి, లక్మేశ్వరి, ఖాసీంబీ దస్తగిరమ్మ, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతన్నను ప్రభుత్వం
# తక్షణమే ఆదుకోవాలి


**రాయదుర్గం ఏప్రిల్ 11 సూర్య న్యూస్** నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఈదురుగాలు వడగళ్ల వానకు చేతికొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్న ప్రతి రైతన్నను రాష్ట్ర ప్రభుత్వం



తక్షణమే ఆదుకోవాలని రాయ దుర్గం రైతు రక్షణ వేదిక అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. లక్షల్లో పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చిన సమయంలో అకాల వర్షాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతన్నలు తీవ్ర నిరాశలో మునిగిపోయారన్నారు. సమాచారాన్ని తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు తక్షణమే వెళ్లి పంట నష్టపరిహార రైతులకు భరోసా కల్పించినందుకు బీసీవై పార్టీ తరపున తాము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అయితే కేవలం పరామర్శించి ఆదుకుంటామని చెప్పి నష్టపరిహారం అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే తాము ఊరుకునేది లేదన్నారు, నేతల మాటలు నీటి మూటలాగ తేలిపోరాదన్నారు, నష్టపోయిన ప్రతి రైతన్నకు న్యాయం జరిగే వరకూ తాను అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మీడియాకి ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి


**హిందూపురం ఏప్రిల్ 11సూర్య న్యూస్** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హిందూపురం డివిజన్ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం



హిందూపురం సూగూ రు గేటు వద్ద మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా సభ్యులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప సామాజిక సంస్కర్త, అణ గారిన వర్గాల వారికి సమాన హక్కులు మరియు ముఖ్యంగా మహిళలకు విద్య నేర్పించుటకు, మహిళ అభ్యున్నతికి అతని భార్యకు విద్య నేర్పించి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది మహిళలకు విద్య నేర్పించినారు. ఈ కార్యక్రమంలో హిందూపురం డివిజన్ చైర్మన్ నందకుమార్, వర్కింగ్ చైర్మన్ శంకరప్ప, కార్యదర్శి శివన్న, సలహాదారులు కేవీ చలపతి, ముని రంగప్ప,జాయింట్ సెక్రెటరీ నాగరాజు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

**హిందూపురం ఏప్రిల్ 11సూర్య న్యూస్** స్థానిక పట్టణం ముద్దిరెడ్డిపల్లిలో ఉన్న అయ్యప్ప స్వామి జన్మదినం సందర్భంగా విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక



పూజల్లో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, వీరయ్య, శ్రీనివాసరావు మరియు బాలాజీ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ అయ్యప్ప స్వామి కరుణా కటాక్షం, చల్లని దీవెనలు పుర ప్రజల పైన ఉండాలని, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పల్లా లక్ష్మీ కుమార్, ఆలయ ప్రెసిడెంట్ పురిడి మంజునాత్, ఆలయ గురుస్వామి సుబ్బరాయుడు, టిడిపి నాయకులు డీ.జె. ఆదినారాయణ, ఎమ్. మారుతి, డి. హరీష్ కుమార్, చంద్ర, నాగేంద్ర, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరే విధంగా చర్యలు

## పది ఏండ్లలో చేయని అభివృద్ధి 15 నెలల్లో చేశాం- మంత్రి పొంగులేటి

**మణుగూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** గత పది సంవత్సరాలలో చేయని అభివృద్ధి మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 15 నెలల్లో ఆర్థిక పరిస్థితి సహకరించక పోయిన అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కడ తగినీయకుండా అభివృద్ధితోపాటు ప్రజలకు ఇచ్చిన హామీలను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి పేదవాడికి అందే విధంగా ఇస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మా ఇందిరమ్మ హయాంలో చేసి చూపెడుతున్నామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి ఇందిరమ్మ ప్రభుత్వ సహాయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్నామని, పేదవాళ్లే కావచ్చు ధనికులు కావచ్చు పది లక్షల రూపాయల వరకు పేదవాడికి జబ్బు చేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ ఆరోగ్య కార్డు ద్వారా ఉచితంగా వైద్య సదుపాయం కల్పిస్తున్నామని, రూ.500లకే ఉచిత గ్యాస్ పథకం, వాటితోపాటు రాజీవ్ యువ వికాస కార్యక్రమం ద్వారా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నిరుద్యోగ యువకులకు రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు అందించే కార్యక్రమాన్ని ఈనెల 14 తేదీ అంబేద్కర్ జయంతి రోజు ప్రారంభిస్తున్నామని, ప్రతి




పేద3 కుటుంబాలు తృప్తిగా సన్న బియ్యం తోటే భోజనాలు చేయాలని ఉగాది పండుగ రోజున ఈ బహుత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని, మా ప్రభుత్వము వస్తే రైతులను రాజుని చేస్తామని వాగ్దానం చేశామని, అన్నమాట ప్రకారం రూ. 2 లక్షల వరకు రైతన్నలకు రుణమాఫీ చేశామని రూ. 25 లక్షల 65 వేల మందికి 687 కోట్ల రూపాయలని రైతు రుణమాఫీ చేసి సన్న వడ్లు పండించే రైతన్నలకు ఎకరానికి రూ.500 ల బోనస్ ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. త్వరలో పినపాక నియోజకవర్గానికి 3500 ఇండ్లు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. గిరిజన ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఎప్పటినుండో పరిష్కరించకుండా ఉన్న పులుసు బొంత ప్రాజెక్టును రాబోయే కొద్ది నెలల లోపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోబోతున్నామని మంత్రి తెలిపారు. ఈనెల 14న అంబేద్కర్ జయంతి రోజు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శిల్పారామంలో సాయంత్రం ఐదు గంటలకి భూభారత చట్టాన్ని ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏదైతే ఒక మైలురాయిగా పేదవాడికి కష్టంతో సంపాదించుకున్న భూములను భద్రత కల్పించే ఒక అద్భుతమైన భూభారతి చట్టం 2025 ని అన్ని జిల్లా కలెక్టర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్లను ఈ సభకి ఆహ్వానించి, రాష్ట్రంలోనీ మారుమూల ప్రాంతంలో ఉండే భూములను ఆసాములకు ద్వారా మనస్ఫూర్తిగా ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి చేతులు మీదుగా ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వంపై ఎంతమంది, ఎన్ని శక్తులు, కుట్రలు కుతంత్రాలు పన్నిన ప్రజల దీవెనలు ఉన్నంతకాలం ఈ ప్రభుత్వాన్ని ఎవరు ఏమి చేయలేరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే...
# జయంతి వేడుకలు


**మంత్రాలయం ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** టౌన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ, రాష్ట్ర



అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జనసేన పార్టీ ఇన్చార్జ్ బి లక్ష్మన్న మాట్లాడుతూ బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతిరావు పూలే బీసీల తరఫున పోరాటం చేసిన మహా యోధుడు, మహా నాయకుడు అని లక్ష్మన్న గారు తెలిపారు. బీసీలు చదువుకొని విద్య ఉద్యోగ పరంగా ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా రంగాలలో బీసీల హక్కుల కొరకు పోరాటం చేసిన మహా నాయకుడు అని లక్ష్మణ తెలిపారు. బీసీలు స్త్రీలు కూడా చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని తన భార్య సావిత్రిబాయి పూలేను మొట్టమొదటి భారత దేశపు మహిళా టీచర్ గా నియమించాడు. అణగారిన వర్గాల బీసీల కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహా నాయకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని లక్ష్మన్న కొనియాడారు. ప్రస్తుత రాజకీయ విషయాలకు వస్తే బీసీల రిజర్వేషన్లను పెంచడం పోయి, రిజర్వేషన్ శాతాన్ని తగ్గిస్తున్నారు. ఇది బీసీ లందరూ గమనించాల్సిన విషయం. భారత దేశంలో కులగణన చేపట్టి బీసీలకు న్యాయం జరగాలని లక్ష్మణ డిమాండ్ చేశారు. బీసీల అందరికీ న్యాయం చేయాలని చట్టసభలలో( ఎమ్మెల్యే, ఎంపీ ) స్థానాలు బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లక్ష్మన్న విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బివి రవిచంద్ర, వనికే గుర్రాజ్, అడవిరాగు, మిడిల్ దీన్నే రాగు, పులుకుక్క రాము, గాలి రాగు, పవన్, మరియు బీసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవరగట్టులో సిసి రోడ్డు ఏర్పాటు

**హొళగుంద ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండలంలోని దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వర స్వామి సన్నిధానంలో నుండి నేరనికి గ్రామానికి కొత్తపేట తాండ మీదుగా వెళ్లే రహదారికి సీసీ రోడ్డు కు



భూమి పూజ చేసినట్లు గుత్తేదారు నరసానాయక్, మాజీ ఎంపీటీసీ మల్లికార్జున తదితరులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు తెదేపా నియోజకవర్గ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ సహకారంతో దేవరగట్టు ప్రాంతానికి సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ సీసీ రోడ్డు పనుల విలువ సుమారు 10 లక్షలు గా ఉందని సచివాలయం సిబ్బంది మరియు తెదేపా నాయకులు రాజా గౌడ్ తదితరులు తెలిపారు. అంతేకాకుండా మరికొన్ని సేవా కార్యక్రమాలకు సైతం శ్రీకారం చుడుతున్నట్లు వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిమ్మప్ప, గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘనంగా జ్యోతి రావు పూలే
# 198వ వర్ధంతి

**విశాఖపట్నం ఏప్రిల్ 11 సూర్య న్యూస్** విశాఖపట్నంలోని తూర్పు ఆంధ్ర యూనివర్సిటీ పాత సి బి ఐ టౌన్, చిన్న వాల్తేరు రోడ్డులో గల మీసేవా కేంద్రం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి విశాఖ జిల్లా రైట్ టు పోరంఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షురాలు రంగోలి గంగాభవాని ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా



ఆమె మాట్లాడుతూ 1829లో మహారా ష్ట్రలో పూలే అణగారిన వర్గంలో జన్మించిన జ్యోతిరావు పూలే చాలా స్వతంత్రమైన, సమగ్రమైన, ఆధునికమైన అవగాహన ఉన్న సంస్కర్తని, 21 సంవత్సరాలలో ఎదురైన ఒక అనుభవం పూలే జీవితాన్ని మార్చేసిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం కృషి చేసిన సంస్కర్త మాత్రమే కాక అణగారిన వర్గాలకు ఎంతో కృషిచేసారని,వారి విముక్తి కోసం ఎంతో కృషి చేశారని, అంతే స్థాయిలో స్త్రీల విముక్తి కోసం వారి అభ్యున్నతి కోసం పాటుపడిన మహానుభావులన్నారు. భారతదేశ సర్వతోముఖాభివృద్ధికోసం మన ప్రజల సంకెల్లను చేదించడానికి అవిశ్రాంతంగా పోరాడిన మహత్తర విప్లవ శక్తి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సోని, శంకర్, గాయత్రి, రమణమ్మ, రవిశంకర్,సౌత్ కో ఆర్డినేటర్ విజయ లలిత, ముత్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రం ఓ అద్భుతమైన
# జల సంపద


**మహానంది ఏప్రిల్ 11 సూర్య న్యూస్** మహానంది క్షేత్రం ఓ అద్భుతమైన జల సంపద అని ఆంధ్రప్రదేశ్ వైద్య విద్యా సంచాలకులు మరియు డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ నరసింహులు అన్నారు. ఆయన శ్రీ గంగా కామేశ్వరి సహిత




మహానందిశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. మొదట ఆలయ వేద పండితులు శాంతిరాం బట్, అర్చకులు ఆయన కు స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిషేక మండపంలో వేద ఆశీర్వచనంతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సుబ్బారెడ్డి, కర్నూల్ మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ ,డాక్టర్ హరి చరణ్, డాక్టర్ విజయ శంకర్, డాక్టర్ అరుణ్ ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆదర్శనీయులు... వేడుకల్లో పలువురు వక్తలు

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 11సూర్య న్యూస్** దేశంలో ఉన్న మహా నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతీరావు పూలే అని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక జీజీహెచ్ సెంటర్లోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, ఎంపీ సానా సతీష్ కుమార్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), వివిధ సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా జరుపు కుంటున్నామన్నారు. సుమారుగా రెండు వందల సంవత్సరాల తర్వాత కూడా ఒక వ్యక్తిని గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు జరుపుకుటున్నా మంటే ఆయన ఎంత గొప్ప వ్యక్తో మనం తెలుసుకో వచ్చునన్నారు. జ్యోతిరావు పూలే స్ఫూర్తిని తీసుకొని యువత ముందుకు నడవాలని ఆయన సూచించారు. వెనుకబడిన వర్గాల విద్య కోసం మానవ హక్కుల కోసం పూలే ఎంతో పోరాడారని కలెక్టర్ తెలిపారు. పార్లమెంట్ సభ్యులు సానా. సతీష్ బాబు మాట్లాడుతూ దేశంలో ఉన్న మహా నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అని ఆయన తెలిపారు. పూలే అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తూ ఈరోజు 513 మంది లబ్ధిదారులకు వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు అందించినట్లు తెలిపారు. కాకినాడ



సిటీ ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ మహిళలకు విద్య ఎంతో అవసరమని అందరూ మాట్లాడుకుంటున్నా సమయంలో తన భార్యకు ముందుగా విద్యనందించి ఆమె ద్వారా మహిళల విద్య వ్యాప్తికి ఎన్నో సంస్థలు ఆయన స్థాపించారన్నారు. బడుగు బలహీన వర్గాల కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతగానో కృషి చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా 513 మంది లబ్ధిదారులకు వివిధ వ్యాపారాలు చేసు కునేందుకు 11 కోట్ల 86 లక్షల 44 వేల రూపాయల రుణాలను చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా బీసీ సంక్షేమాధికారి ఎం లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ అద్దంకి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ బీసీ




కార్పొరేషన్ డైరెక్టర్లు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్, బీసీ సంక్షేమ సంఘాల నేతలు, బీసీ నాయకులు చొల్లంగి వేణు గోపాల్, నురుకుర్తి వెంకటేశ్వర రావు, గుత్తుల వెంకటరమణ, సుందరపల్లి గోపాల కృష్ణ, ఒమ్మి బాలాజీ, చప్పిడి వెంకటేశ్వరరావు, ఎవిడి మెంటారావు, ముగ్గళ్ళ బాబూరావు, బడే వెంకటకృష్ణ, బత్తుల భవాని, దారపు శిరీష తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనసేన, బీజేపీలకు చెందిన నాయకులు హాజరై పూలే విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## కసాపురం ఎంపిఎస్ స్కూల్ విలీనం

# రద్దు చేయండి

**దండోరా ఆధ్వర్యంలో గుంతకల్ ఎంఈఓ కు వినతి**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్** అనంతపురం జిల్లా ,గుంతకల్ రూరల్ కసాపురం గ్రామంలో టెంపుల్ దగ్గర ఉన్నటువంటి ఎంపీఎస్ స్కూల్ ను మరొక






చోటకు మార్చడం విలీనం చేయడం రద్దు చేయాలని కోరుతూ దండోరా ఆధ్వర్యంలో గుంతకల్లు ఎంఈఓ కు వినతిపత్రం అందించారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేఎల్ స్వామిదాస్ ఆధ్వర్యంలో కసాపురం గ్రామస్తులు దండోరా నాయకులు కలిసి ఎంఈఓ కార్యాలయాన్ని చేరుకొని నిరసన తెలియజేసి, టెంపుల్ దగ్గర ఉన్న ఎంపీ ఎస్ స్కూల్ ను వేరొక చోటికి మార్చడం వలన విద్యార్థులు చాలామంది చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. కసాపురం గ్రామంలో ఉన్నటువంటి టెంపుల్ స్కూల్ ఎంపిఎస్ స్కూల్ ను వేరొక చోటికి మార్చడం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తూ గుంతకల్ మండల ఎంఈఓకు, కోరారు.స్కూలును మార్చడం వలన విద్యార్థులకు విశాలమైన గదులు కలిగిన స్కూల్ టెంపుల్ స్కూల్ మరియు విద్యార్థులకు ప్లే గ్రౌండ్ గాని వెంటిలేషన్ గాని టెంపుల్ దగ్గర ఉన్నటువంటి ఎంపీ ఎస్ స్కూల్ నందు అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. విద్యార్థులకు ఆటల స్థలము గదులలో వెంటిలేషన్ చాలా బాగుగా ఉన్నాయి. పైగా ఇక్కడ బోధిస్తున్న టీచర్లు కూడా విద్యార్థులకు మంచి విద్యాభ్యాసము శిక్షణ క్రమశిక్షణ నేర్పుతున్నారు అన్నారు.ఈ ఎం పి ఎస్ స్కూల్ ను మరొక చోటికి మార్చడం వలన విద్యార్థులకు చాలా ఇబ్బందులు కలుగుచున్నవి జిల్లా కలెక్టర్ ,, జిల్లా ఎడ్యుకేషన్ అధికారులు గుంతకల్ మండల ఎంఈఓ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టి , కసాపురం గ్రామంలో టెంపుల్ దగ్గర ఉన్నటువంటి ఎంపీఎస్ స్కూల్ ను వేరొక చోటుకు మార్చుకుండ యధావిధిగా కొనసాగించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మార్పీఎస్ దండోరా నాయకులు సంబంధిత అధికారులకు కోరుతున్నట్లు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేల్ స్వామిదాస్ మాదిగ గుంతకల్ మండల అధ్యక్షులు పవన్ ఆంజనేయులు మాదిగ , ఉపాధ్యక్షులు జయరాం మాదిగ , ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే...

# 198 జయంతి వేడుకలు

**రైల్వే కోడూరు ఏప్రిల్ 12 సూర్య న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తత్వవేత్త రచయిత విప్లవవేత్త నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే198 వ జయంతి సందర్భంగా రైల్వే కోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆదేశాల మేరకు రైల్వే కోడూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం పక్కన ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే




విగ్రహానికి రైల్వే కోడూరు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజ రెడ్డి కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా రామిరెడ్డి తజారెడ్డి మాట్లాడుతూ 1827 లో మహాత్మ జ్యోతిరావు పూలే జన్మించారని 63 సంవత్సరాలు భూమ్మీద జీవించినప్పటికీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేరుగాంచి బాల్యవివాహాలు అరికట్టి మహిళలకు విద్యా హక్కు కల్పన అస్పృశ్యతను రూపుమాపేందుకు నిర్విరామంగా కృషిచేసి సమ సమాజ స్థాపనకు విజన్ కలిగి జీవించిన తత్వవేత్త మేధావి పూలే అన్నారు మానవునిగా ఎంతోమంది పుడుతూ ఉంటారు మరణిస్తూ ఉంటారు మానవ జన్మను సార్థకం చేసుకున్న మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు మనిషి ఎన్ని రోజులు బ్రతకామన్నది ముఖ్యం కాదని సమాజ కోసం సమాజ అభ్యున్నతి కోసం ఏం చేశామన్నది ముఖ్యమని మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించే దిశగా విద్య ద్వారా సమ సమాజం సాధ్యమని విశ్వసించి అదే బాటలో కొనసాగుతున్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామక్రిష్ణ, సర్పంచ్ హరికృష్ణ రెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, మంధల నాగేంద్ర, ఎంపీటీసీ బండారు మల్లికార్జున, ఇనమాల మహేష్, రత్నయ్య కరీముల్లా, సుబ్బరాయుడు, కొర్లకుంట శంకర, లక్ష్మయ్య, గణేష్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే

# జయంతి ఉత్సవాలు

**పెదపూడి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** క మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కేతా తులసి శ్రీనివాస్ మండల అభివృద్ధి అధికారి కె నరేంద్ర



రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసారని పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను సంస్థను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసే విధంగా అన్ని మతాలు, కులాల ప్రజలను ఈ సంఘంలో చేర్చుకొని కుల వ్యవస్థ నిర్మూలనకు నడుంబిగించారని ఆ రోజుల్లోనే మహిళలకు అక్షరాస్యత కలగజేయాలని ఒక ఉద్యమం చేపట్టారని వారు తెలియచేసారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ఎం.ఎస్. ఎన్.రెడ్డి ఏవో శ్రీనివాస రావు మండల సిబ్బంది మరియు సర్పంచులు స్టాఫ్ మండల విద్యాశాఖ అధికారి మరియు వారి యొక్క సిబ్బంది కలిసి ఘనంగా పూలే గారి జయంతోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెదపూడి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# శివధనుర్భంగాలంకారంలో శ్రీరామచంద్రమూర్తి రాజసం







**ఒంటిమిట్ట ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 7.30 గంటలకు శివధనుర్భంగాలంకారంలో శ్రీ కోదండ రాములవారి రాజసం భక్తులకు కనువిందు చేసింది.కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా,మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వయంవరం సమయంలో శ్రీరాముడు శివుని విల్లును విరిచి సీతమ్మవారిని వివాహమాడే ఘట్టాన్నిగుర్తుచేసేది. శివధనుర్భంగాలంకారం. సీతారాముల కల్యాణం రోజున ఉదయం ఈ అలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై...

# అవగాహన కార్యక్రమం

**చిలమతూరు ఏప్రిల్ 11సూర్య న్యూస్** మండల పరిధిలో ని కోడూరు గ్రామపంచాయతీ, కొండ చెక్ పోస్ట్ నందు సమర్థనం ట్రస్ట్ డిజేబుల్ స్టూడెంట్లకు చైర్మన్ వెంకటేశ్వర్



సహకారంతో రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కెనరా బ్యాంక్ సహకారంతో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినది. గోరంట్ల కేంద్రం చిలమత్తూరు మండలంలో బి హరికృష్ణ సి యఫ్ ఎల్ కౌన్సిలర్ గా విధులు నిర్వహిస్తున్నారు.శుక్రవారం ప్రత్యేకంగా సమర్థానం ట్రస్ట్ నందు ఆఫ్. ఎల్. కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది కార్యక్రమానికి పి శివ శంకర్ రెడ్డి, సీ.యఫ్.ల్ సత్యసాయి జిల్లా కోఆర్డినేటర్ హాజరు కావడం జరిగినది. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా మరియు ప్రధానమంత్రి సురక్ష బీమా ఇన్సూరెన్స్ పథకాలకు బ్యాంక్ ఖాతా కలిగినటువంటి వారు చేయడానికి ఒకసారి ప్రీమియం చెల్లించి అప్లై చేసుకోవాలని తీసేశారు అలాగే (మనీ యాప్) ఈ రకమైన యాప్‌లు దృశ్య గుర్తింపు (ఇమేజ్ రికగ్నిషన్) లేదా మెషీన్ లెర్నింగ్ టెక్నాలజీ ఆధారంగా నోట్‌ను స్కాన్ చేసి దాని విలువను గుర్తిస్తాయి. ఇవి ముఖ్యంగా దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు ఉపయోగపడతాయి. ఇది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూపొందించిన యాప్, డౌన్‌లోడ్ చేయాలంటే గూగుల్ ప్లే స్టోర్ లో "మని రబీ ఐ" అని టైప్ చేయండి.డౌన్‌లోడ్ చేసి ఉపయోగించవచ్చు. తెలియజేశారు డిజేబుల్ పర్సన్స్ కి మరియు వృద్ధులకు డోర్ స్టెప్ బ్యాంకింగ్ కూడా అందుబాటులో ఉన్నది దాన్ని మీరు ఉపయోగించుకోవాలని చేయించారు, మరి ఎన్నో సామాజిక భద్రతా పథకాలపై అవగాహన పించడం జరిగినది.అలాగే ఆర్. బి. ఐ – వి ఐ డి ఎస్ – సీఫల్ కౌన్సిలర్ బి, హరికృష్ణ మాట్లాడుతూ కుటుంబ ఆర్థిక బడ్జెట్ ప్రణాళిక సిద్ధం కోవాలని మరియు బెట్టింగ్ యాప్స్ వాడుగూదని తెలియజేశారు ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాల పై అవగాహన కల్పించడం జరిగినది. ఎవరైనా సైబర్ ఫ్రాడ్ కి గురైనచు 1930 కి కాల్ చేయాలని చెప్పడం జరిగినది.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే

# 198 జయంతి వేడుకలు

**చౌడేపల్లి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తత్వవేత్త రచయిత విప్లవవేత్త నవయుగ వైతాళికుడు మహాత్మ జ్యోతిరావు పూలే198 వ జయంతి



సందర్భంగా స్థనిక తాహాశిల్దార్ కార్యాలయం లో జ్యోతి రావు పూలే చిత్రపటానికి సిబ్బందితో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా తాహాశిల్దార్ హనుమంతు మాట్లాడుతూ 1827లో మహాత్మ జ్యోతిరావు పూలే జన్మించారని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేరుగాంచి బాల్యవివాహాలు అరికట్టి మహిళలకు విద్యా హక్కు కల్పన అస్పృశ్యతను రూపుమాపేందుకు నిర్విరామంగా కృషిచేసి సమ సమాజ స్థాపనకు విజన్ కలిగి జీవించిన తత్వవేత్త మేధావి పూలే అన్నారు.మానవునిగా ఎంతోమంది పుడుతూ ఉంటారు మరణిస్తూ ఉంటారు మానవ జన్మను సార్థకం చేసుకున్న మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. మనిషి ఎన్ని రోజులు బ్రతకామన్నది ముఖ్యం కాదని సమాజ కోసం సమాజ అభ్యున్నతి కోసం ఏం చేశామన్నది ముఖ్యమని మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించే దిశగా విద్య ద్వారా సమ సమాజం సాధ్యమని విశ్వసించి అదే బాటలో మనం కొనసాగాలని సందర్భంగా గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదివాసీల పేరుతో బెదిరిస్తే ఊరుకోం

**జేఏసీ ముఖ్య సలహాదారుడు ఊకే ముద్దరాజు**

**మణుగూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండల వ్యాప్తంగా ఆదివాసీ సంఘాల పేరుతో వివిధ రకాల వ్యాపారస్తులను, గిరిజనేతరులను భయభ్రాంతులకు గురిచేస్తే ఊరుకునేది లేదని ఆదివాసీ జేఏసీ ముఖ్య సలహాదారుడు ఊకే ముద్దరాజు శుక్రవారం ప్రకటనలో హెచ్చరిం చారు. కొంతమంది గిరిజన సంఘం పేరుతో నాయకులుగా చలామణి అవుతున్న ఆదివాసి ద్రోహులు చిన్నాచితక అన్ని రకాల వ్యాపారస్తులను, గృహ యజమానులను వివిధ సంఘాల పేరుతో బెదిరిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నారని మా దృష్టికి వచ్చిందన్నారు. మీరు ఎవరికీ ఎటువంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం




లేదన్నారు. మీకు మేము అండగా ఉంటామని భరోసా కల్పించారు. నిజమైన ఆదివాసీలు ఎవరు ఇలాంటి పనులు చేయరని, వీరి వల్ల ఆదివాసి సమాజం చిన్న చూపుకు, ఏవగింపుకు గురవుతుందన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎవరైనా ఆదివాసీలమని చెప్పి మిమ్మల్ని బెదిరిస్తే, ప్రతి మండలంలో ఆదివాసి జేఏసీ టీములు ఉన్నాయని వారి దృష్టికి సమస్యను తీసుకువెళితే కట్టడి చేసి వారి నుండి మీకు రక్షణ కల్పిస్తారని తెలియజేశారు.

## కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి

# కళ్ళజోళ్ళ పంపిణీ చేసిన కలెక్టర్

**మణుగూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** కంటి ఆపరేషన్లు చేయించుకున్న భాదితులకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ కళ్ళజోళ్లను అందించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్, వైద్య విధాన పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం,



మారుతి నర్సింగ్ కళాశాల భద్రాచలం వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగాకంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో 1075 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుకున్నారు.102 రోజులపాటు నిర్విరామంగా జరిగిన ఈ కంటి వైద్య శిబిరం రాష్ట్రస్థాయిలో ఒక రికార్డు సాధించింది. గత నెలలో చివరి విడతగా 45 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించారు. వారికి జిల్లా కలెక్టర్ క్యాంప్ క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం ఉచితంగా కళ్ళజోళ్ళను అందించారు. ఎటువంటి అవాంతరాలకు తావివ్వకుండా దిగ్విజయంగా కంటి ఆపరేషన్లు నిర్వహించిన డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు బృందం, డిసిహెచ్ఎస్ రవిబాబు, ఆప్తాల్మిక్ అధికారి జి సంజీవరావులను కలెక్టర్ అభినందించారు.

## చౌక దుకాణం బియ్యం పంపిణీ చేసిన

# చౌడవరం సుబ్బ నర్సయ్య

**రైల్వే కోడూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** కాకర్ల శివయ్య నాయుడు సర్పంచి ఆధ్వర్యంలో రేషన్ షాపును ప్రారంభించారు అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి మండలం మంగళంపల్లి గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుంచి



రెగ్యులర్ డీలర్ లేక మంగళంపల్లి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆ గ్రామ సర్పంచి కాకర్ల శివయ్య నాయుడు చొరవ తీసుకొని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి తో మాట్లాడి మంగళంపల్లికి చౌక దుకాణాన్ని ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు ఆదేశించడం జరిగింది అధికారులు వెంటనే కాకర్ల వారి పల్లి డీలర్ కు ఇన్చార్జి రద్దు చేసి బొమ్మ వరం డీలర్ కు ఇన్చార్జి ఇవ్వటం జరిగింది టిడిపి పార్టీ కార్యకర్త కాకర్ల శివయ్య నాయుడు ఆధ్వర్యంలో రేషన్ బియ్యం మంగళంపల్లి ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది.


# లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ సేవలు అమోఘం

**సామాజిక సేవలకు ఆత్మీయ ఘన సత్కారం...గుంతకల్లు టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** అనంతపురం జిల్లా,గుంతకల్లు పట్టణంలో లెజెండ్ ఆర్గనైజేషన్ సేవలు అమోఘం అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుంతకల్లు టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి పేర్కొన్నారు. శుక్రవారం గుంతకల్లు పట్టణం లో సరోజిని నాయుడు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల లో మహాత్మ జ్యోతిబా పూలే దంపతులు విగ్రహావిష్కరణ మరియు జ్యోతి బా పూలే జయంతి వేడుకలు సందర్భంగా మహనీయుల సంస్కరణ సేవా సమితి అధ్యక్షుడు డా.ఎస్.మాధవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా గుంతకల్లు ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు జనసేన ఇన్చార్జి వాసగిరి మనికంఠ బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలిమి రామాంజినేయులు హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల దీన బాంధవుడు ,సంఘ సంస్కర్త,కుల వివక్షత కు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ,వారి విద్యాభివృద్ధికి కోసం కృషి చేసిన మానవతా వాది అని కొనియాడుతూ



నూతన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు.అనంతరం వివిధ రంగాలలో కృషి చేసిన వారికి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేశారు.అందులో బాగంగా అనేక మంది ఆపదలో ఉన్న ఉంటూ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్న వారికి రక్తదానం చేయిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్న లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ రంజాన్ ను ఘనంగా



సన్మానించి జ్ఞాపికను అందచేశారు.అనంతరం లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ రంజాన్ మాట్లాడుతూ రక్తదానం మహాదానం రక్తదానం చేయండి నిండు నూరేళ్ల జీవితాన్ని కాపాడండి అన్నారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్స్‌లో ప్రవేశ పరీక్ష తేదీ మార్పు

**మహానంది ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్లో ఆరవ తరగతిలో ప్రవేశాల కొరకు నిర్వహించే ప్రవేశపరీక్ష ఈనెల



20వ తేదీ కి బదులుగా 21వ తేదీన జరగనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కె.లక్ష్మణరావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆ తేదీన ఈస్టర్ పర్వదినం ఉన్న కారణంగా 21వ తేదీకి పరీక్ష మార్పు జరిగినట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి, 21వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారందరూ హాజరు కావాలని తెలిపారు.

### జయన్న చేస్తున్న సామాజిక సేవలకు

## ఆత్మీయ ఘన సత్కారం

**గుంతకల్లు ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** పట్టణంలో సరోజిని నాయుడు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల లో మహాత్మ జ్యోతిబా పూలే దంపతులు విగ్రహావిష్కరణ మరియు జ్యోతి



బా పూలే జయంతి వేడుకలు సందర్భంగా మహనీయుల సంస్కరణ సేవా సమితి అధ్యక్షుడు డా.ఎస్. మాధవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రోగ్రాం కు ముఖ్య అతిథులుగా గుంతకల్లు ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు జనసేన గుంతకల్లు నియోజకవర్గం సమన్వయ బాధ్యుడు వాసగిరి మనికంఠ, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలిమి రామాంజినేయులు హాజరయ్యారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల దీన బాందవుడు ,సంఘ సంస్కర్త,కుల వివక్షత కు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ,వారి విద్యాభివృద్ధికి కోసం కృషి చేసిన మానవతా వాది అని కొనియాడుతూ నూతన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వివిధ రంగాలలో కృషి చేసిన వారికి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేశారు.అందులో బాగంగా గత 18 సంవత్సరాలు అనేక మంది పేద మధ్యతరగతి విద్యార్థులు కు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ వారిని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తూనే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్న యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందచేశారు.అనంతరం జయన్న మాట్లాడుతూ సమాజసేవ చేసేవారిని గుర్తించి వారి సేవలకు గౌరవం ఇవ్వడం ద్వారా ఇతరులను కూడా సమాజ సేవ కు ప్రోత్సాహించవచ్చు అని తెలిపారు.

### అణగారిన వర్గాలకు ఆశాదీపం

## జ్యోతిరావు ఫూలే

**బిక్కవోలు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం వైకాపా నాయకుల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి




వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రంగాపురం గ్రామ సర్పంచ్ గండికోట వీరభద్రరావు, బిక్కవోలు మండలం ఉపాధ్యక్షులు బుద్ధ కన్నారావు హాజరయ్యారు ముందుగా బిక్కవోలు కెనాల్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా భద్రం మాట్లాడుతూ పూలే ఒక భారతీయ సామాజిక సంస్కర్త, రచయిత మరియు పేద కార్మికులు మరియు మహిళలకు సమానత్వం కోసం పోరాడిన మహెూన్నతమైన వ్యక్తిని అప్పటి అగ్రకులాల విచక్షణను అడ్డుకున్న బలమైన విమర్శకుడని మహిళలు అభివృద్ధి చెందుతూన దేశం అభివృద్ధి చెందుతుందని పలికిన మొట్టమొదటి సంఘసంస్కర్తనే ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కదలరు.. కుర్చీ వదలరు..!

**ఏళ్లకు పైబడి ఒకే సీటులో తిష్ఠ, పాతుకుపోయిన ఉద్యోగులు..?**

**కొంత మంది ఉద్యోగులు అవినీతి తో సస్పెండ్ అయి, తిరిగి అదే కార్యాలయంలో పోస్టింగ్...!**

**ఏజెన్సీలో ఉద్యోగ బదిలీలు చేపట్టాలి..సామాజిక కార్యకర్త కర్నె రవి**

**పినపాక ఏప్రిల్ 10సూర్య న్యూస్ :** నియోజకవర్గం లోని సబ్ డివిజన్ కేంద్రంలో చాలా మంది ఉద్యోగులు ఏళ్ళతరబడి ఆయా కార్యాలయాలలో ఎటువంటి బదిలీలు లేకుండా పాతుకుపోయారని, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఏజెన్సీలో ఉద్యోగ బదిలీలు



చేపట్టాలని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాలుమారినా.. ప్రజాప్రతినిధులు మారినా సబ్ డివిజన్ కేంద్రంలో పనిచేసే కొంత మంది ఉద్యోగులు మాత్రం ఇక్కడే ఏళ్ల తరబడి ఉండి పోయారని, కద లరు, సీటు వదలరు అన్న చందంగా వీరి వ్యవహార శైలి నెలకొందని ఆరోపించారు. కొందరు ఉద్యోగులు ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖా తర్ చేస్తూ బదిలీల జీవోలను కూడా పక్కనపెట్టి విధులు నిర్వహిస్తున్నారని ఆయన ఆగ్రహిం చారు. ఏళ్లుగా ఒక చోటే పనిచేస్తుంటే చక్రం తిప్పక మరేం చేస్తారు అనే విధంగా పరిస్థితి నెలకొంద న్నారు.కనీస బదిలీలు కూడా వీరికి లేకపోవడంతో సబ్ డివి జన్లోనే విభాగాలు మారుతూ ఉద్యోగాలు చేసుకుంటున్నారని, స్థానిక పరిస్థితులపై పూర్తి అవ గాహన ఉన్న వీరికి బదిలీలు లేక పోవడంతో వచ్చిన ఉన్నతాధికారులు వారినే ఫాలో అవు తున్నారని,దీంతో అధికారం ఇష్టారాజ్యంగా మారుతోందన్నారు. కొంత మందికి బదిలీలు వచ్చినా వెళ్లకుండా గతంలో నిలుపుదల చేయించుకున్నారని, కొంత మంది ఉద్యోగులు పది ఏళ్లగా ఒకే సీటుకు పరిమితమై చక్రం తిప్పుతున్నారని. బదిలీలు ఉన్నా వివిధ విభాగాల్లో సీట్లు మారుతున్నారు తప్ప, వేరొక చోటుకు బదిలీ ఉండకపోవడంతో ఆడిందే ఆట అన్న చందాన సబ్ డివిజన్ కేంద్రంలో కొంత మంది ఉద్యోగుల తీరు ఉందన్నారు. దీంతో ఇష్టానుసారం పనిచేస్తు,అనేక ఆరోపణలు ఉన్న ప్పటికి వీరిని ఏమీ చేయలేని పరిస్థితి ఉన్నతాధి కారు లలో నెలకొందన్నారు. మరోవైపు బదిలీల ఉత్తర్వులు వచ్చిన కొందరు ఉద్యోగులు ప్రజాప్రతినిధులతో వ్యక్తిగతంగా మాట్లాడుకొని బదిలీలు నిలుపుదల చేసుకున్న ఘటనలు కూడా ఉన్నాయన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఏళ్లుకు పైబడి ఒకే సీటులో తిష్ఠవేసి పాతుకుపోయిన ఉద్యోగులను గుర్తించి, ఏజెన్సీలో ఉద్యోగ బదిలీలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆఫర్ ఉంది త్వరపడండి

**అదనపులోడ్ క్రమబద్ధీకరణ పై ధరల తగ్గింపు ...విద్యుత్ వినియోగదారులకు సదవకాశం**

**నంద్యాల ఏప్రిల్ 11 సూర్య న్యూస్** మీ ఇంట్లో విద్యుత్ సరఫరాలో తరచూ. సమస్యలు తలెత్తుతున్నాయా హై, లో వోల్టేజ్ సమస్యలతో సతమతమవుతున్నారు ఎన్నిసార్లు మార్చిన పూజులు కాలిపోతూ ఉన్నాయా వీటన్నిటికీ కారణం ఉపకారణాలకు తగినంత విద్యుత్ లోడు లేకపోవడమే. దాన్ని క్రమబద్ధీకరించుకుంటే సమస్య పరిష్కారం దొరుకుతుంది. ఎందుకు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపి డి ఎస్ పి డి సి ఎల్) వినియోగదారులకు సదవకాశాన్ని కల్పించింది. అదనపులోడు క్రమబద్ధీకరణ పై రాయితీలు ప్రకటించింది.సాధారణంగా ఇల్లు నిర్మించుకునే సమయంలో కనీస లోడుతో విద్యుత్ కనెక్షన్ తీసుకుంటారు. ఆ తర్వాత క్రమంగా వివిధ రకాల ఉపకరణాలు వచ్చి చేరుతాయి వాటికి అనుగుణంగా సరఫరా సామర్థ్యం లేకపోవడంతో తరచూ ఇబ్బందులు కలుగుతాయి. ఈ విషయంపై చాలామంది అవగాహన ఉండదు. కొందరికి తెలిసిన అదనపుల్లోడును దరఖాస్తు చేస్తే వేలల్లో ఖర్చు అవుతుందని ఉద్దేశంతో ముందుకు రావడం లేదు. ఒక వినియోధుడు గృహ నిర్మాణం





చేసేటప్పుడు కిలోవాట్ విద్యుత్ అవసరమవుతుందని దరఖాస్తు చేసుకుంటాడు. ఆయన ఇంట్లో మూడు ఫ్యాన్లకు 180 వాట్స్, నాలుగు ట్యూబ్ లైట్లకు 160 వాట్స్, మిక్సీకి 400 వాట్స్, మోటర్కు 500 వాట్స్, చొప్పున 1240 వాట్స్ వినియోగం జరుగుతుంది. అంటే ఒక కిలో వార్డ్ పరిమిది దాటిపోతుంది. అంటే రెండు కిలోమీటర్స్ పరిధిలోకి వారు వచ్చినట్లే. వీటికి అదనంగా ఏసి 1800 వాట్స్, గ్రీజర్ 2000 వాట్స్, ఫ్రిడ్జ్ 500 వాట్స్, వాషింగ్ మిషన్ 400 వాట్స్ వాడుతున్నారు. లోడు పెంచుకోకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ఒక కిలో వాట్ పాత ధర 2250 రూపాయలు తగ్గింపు ధర 1250 రూపాయలు, రెండు కిలో వాట్ పాత ధర 4450 రూపాయలు, తగ్గింపు ధర 2,450, మూడు కిలో వాట్స్ పాత ధర 6650 తగ్గింపు ధర 3650, నాలుగు కిలో వాట్ పాత ధర 8,850 రూపాయలు తగ్గింపు ధర 4850 రూపాయలు.విద్యుత్ లోడు సామర్థ్యం పెంచకపోవడంతో నిర్వహణలో ఇబ్బందులు వస్తాయి. వాటిని గుర్తించి వినియోదారులు లోడ్ క్రమబద్ధీకరణకు ముందుకు రావాలి. జూన్ 30 వరకు సగం ధరకే తీసుకుంటారు. ఆసక్తి ఉన్నవారు ఏపీ సిడిపిఎల్ వెబ్సైట్, విద్యుత్ కార్యాలయాలు, మీసేవ కేంద్రాలకు వెళ్లి వచ్చిందంగా దరఖాస్తు చేసుకోవచ్చు అని మహానంది మండల ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

### వైసిపి కార్యాలయంలో ఘనంగా

## మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి కార్యక్రమం

**విజయవాడ ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** విజయవాడ స్థానిక బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయం నందు మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ



ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక తత్వవేత్త నవయుగ వైతాళికుడు శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని కార్పొరేటర్లు, మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి మాజీ చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్పొరేటర్లు యరడ్ల ఆంజనేయ రెడ్డి, షేక్ ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, శిరంశెట్టి పూర్ణచంద్రరావు, ఆర్టిజన్ సెల్ అధ్యక్షులు తోలేటి శ్రీకాంత్, పార్టీ నాయకులు దేరంగుల రమణ, మజ్జి శ్రీనివాసరావు, శీరం వెంకటరావు, బూదాల శ్రీను, పశ్చిమ బిసి సెల్ అధ్యక్షులు దుక్క హరిభాస్కర్, పొలిమెట్ల శరత్, మల్కాపురం కనకారావు, తుపాకుల గురుమూర్తి రెడ్డి, పిళ్ల సూరి బాబు జగ్గు, తొత్తడి వరలక్ష్మి, కర్రీ గౌరీ, ఎనుగుల సునీల్ కుమార్, నడికట్టు రమణ రెడ్డి, గంపల నవీన్ కుమార్, పేరూరి దుర్గాభవాని, వానపల్లి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి

**నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి**

**విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్**

**విజయవాడ ఏప్రిల్ 11 సూర్య న్యూస్** వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్





అన్నారు.శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సర్కిల్ 1 పరిధిలో గల గాంధీ హిల్, పరిసర ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జెండా చెట్టు వద్దగల లోడర్ పాయింట్ పరిశీలించారు, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగాలని రోడ్లపైన వ్యర్థాలు ఎవరు వేయకుండా ఎప్పటికప్పుడు ఇంటి వద్దనే సేకరణ చేసేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. లోడర్ పాయింట్లలో కూడా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రమైన వాతావరనాన్ని నెలకొల్పాలని తెలిపారు.గాంధీజీ వద్ద ఔట్ ఫాల్ డ్రైన్లో జరుగుతున్న డీజిల్టింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఎక్స్కెటర్ ద్వారా తీస్తున్న వ్యర్థాలను పరిశీలించి ఎప్పటికప్పుడు వ్యర్థాలన్ని తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.తదుపరి గాంధీ మహిళా కళాశాల వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు, టోకెన్లు సమయానికి ఇస్తున్నారా లేదా, అన్న క్యాంటీన్ సమయపాలన పాటిస్తున్నారా లేదా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారు లేదా వంటి అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలు ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాలకృష్ణ నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

### స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం...

## అభివృద్ధి చెందదని భావించిన గొప్ప వ్యక్తి పూలే

**బిక్కవోలు ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జ్యోతిరావ్ పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు తేతలి సుమ ఎంపీడీవో వి. శ్రీనివాస్ హాజరయ్యారు ముందుగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లుర్పించారు అనంతరం వారు




మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించేవారని పూలే అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారని. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారని. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారని విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్.ఎ.ఇ. కె.సాయి కుమార్, సీనియర్ సహాయకులు కె.మంగరాజు, జూనియర్ సహాయకులు ఎస్.ఉమామహేశ్వర రెడ్డి, టైపిస్టు పప్పు శ్రీను మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రంథలయంలో జ్యోతి రావు పూలె

## జయంతి వేడుకలు

**చిలమత్తూరు ఏప్రిల్ 11సూర్య న్యూస్:** మండల కేంద్రం లోని గ్రంధాలయం నందు గ్రంథాలయాధికారి ఆర్ మల్లికార్జున ఆధ్వర్యంలోశుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే



జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడమైనది ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయాధికారి మల్లికార్జున మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అంచివేతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలకు తను అండగా నిలిచాడు. అందరికీ చదువు ఎంతో అవసరమని పాఠశాలలను రూపొందించారు. స్త్రీలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు ఆదినారాయణప్ప గ్రంథాలయ పాఠకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి

**హిందూపురంఏప్రిల్ 11సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి నిర్వహించి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసి 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు అని తెలియచేశారు. ఆయన, ఆయని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు అన్నారు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు అన్నారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారు అని తెలియ చేశారు. అతను వితంతువుల




కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు అన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించిన మొట్టమొదటి జంట పులే ఆయన భార్య సావిత్రీబాయి పులే అని తెలియచేశారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని తెలియ చేసారు . ఇంతటి మహానుభావుడికి నివాళులర్పించే అవకాశం మనకు దక్కిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కె.వి చలపతి , తిరుపతి జిల్లా ఇన్చార్జ్ పిడి పార్థసారథి , హిందూపురం అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్, జిల్లా కార్యదర్శి తిరుమలేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టీ కే బాబు, బండి కృష్ణప్ప, రమ్య, రాజశేఖర్, నరేష్, శేఖర్, లక్ష్మీనారాయణ, యు మోహన్, వెంకటరామిరెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, సడ్లపల్లి కృష్ణప్ప, గోపాల్, సత్తి , శివన్న , శంకరప్ప, నందకుమార్, మునిరంగప్ప, సురేషు, బాలాజీ, నాగరాజు, ఈశ్వర, గంగాధర, గోవిందప్ప, శ్రీరాములు, లక్ష్మీనారాయణ, మహేష్ , రామంజి, నాగమణి, పద్మావతి, గోవిందప్ప, మహేష్ మరియు బీసీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట ఏప్రిల్11 సూర్య న్యూస్** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్య అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది మహాత్మ



జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో, చిల్లకల్లు రోడ్డు, కమల సెంటర్లో ఉన్న జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి నెట్టెం రఘు రామ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో మనుషులంతా అన్ని రంగాలలో సమానత్వంతో జీవించాలని ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారబోసిన గొప్ప భారతీయ సామాజిక తత్వవేత్త అని కొనియాడారు.మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, గింజుపల్లి రమేష్, కట్టా వెంకట నరసింహారావు,కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్,మరియు నాయకులు ఆవుల రామారావు, కళ్యాణం బ్రదర్స్, బొల్లేపల్లి భోజరాజు, కోటగిరి సుధాకర్, మారేపల్లి శౌరి, తాళ్లూరి వెంకటేశ్వర్లు,మారేపల్లి భాష, వేదులాపురి సైదా,పూసల పుల్లారావు, కాటగాని నరసింహారావు, పునుగుపాటి పుల్లారావు, యామర్తి బోస్ యాదవ్, షేక్ ఖాసిం మరియు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి
# కళ్యాణ మహోత్సవం

**మహానంది ఏప్రిల్11 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని గాజులపల్లి గ్రామంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తృతీయ వార్షికోత్సవ





బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నరసింహ చార్యుల బృందంచే వేద మంత్రోచ్ఛరణల మధ్య, మంగళ వాయిద్యాలు మోగుతుండగా, స్వామి వారు అమ్మవారి మెడలో మంగళసూత్ర ధారణ చేశారు. అంతకు ముందే స్వామి, అమ్మవార్లను పట్టు వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించి, రంగురంగుల పూలతో అలంకరించిన వేదిక పైన ఆసీనులను చేసి శాస్త్రోక్తంగా పుణ్యా వాచనం, కంకణ ధారణ రక్షాబంధన్ , పాదప్రక్షాళన, జీలకర్ర బెల్లం వంటి కళ్యాణ తంతును నడిపించారు. భక్తుల గోవింద నామ స్మరణ మధ్య అర్చకులు నరసింహచార్యుల బృందం ఆధ్వర్యంలో కళ్యాణాన్ని జరిపించారు. అనంతరం తలంబ్రాలు ఘట్టం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి పరవశించిపోయారు. కళ్యాణ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను చేశారు. అనంతరం గ్రామంలోని ప్రజలందరూ ఆలయ కమిటీ, శ్రీవారి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఘనంగా వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం:-** మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయ తృతీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా, నాలుగవ రోజు సామి అమ్మవార్లను పల్లకిలో కొలువుదిర్చి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## ఎటువంటి ఫలితాలు వచ్చిన...
# ఆందోళన చందవద్దు

**-ఎస్టియు నాయకులు ఆదినారాయణ రెడ్డి**



**రైల్వే కోడూరు ఏప్రిల్ 11 సూర్యా న్యూస్:** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఫలితాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేస్తున్న నేపథ్యంలో ఎస్ టి యు రాష్ట్ర నాయకులు ఆదినారాయణ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎటువంటి ఫలితాలు వచ్చినప్పటికీ విద్యార్థులు ఆందోళన చెందవద్దని క్షణికావేశ చర్యలకు పాల్పడవద్దని విద్యార్థులకు ఆదినారాయణ రెడ్డి సూచించారు ప్రతి ఒక్కరు మంచి ఫలితాలను సాధించాలని చదువుకొని పరీక్షలు రాయడం జరుగుతుందని బాగా చదువుకుని నేర్చుకున్న ప్రశ్నలు పరీక్షలలో రాలేదని మంచి మార్కులు రాలేదని ఫెయిల్ అయ్యానని ఎవరు ఆందోళన చందనవసరం లేదని క్షణిక ఆవేశ ఒత్తిడికిలోనై ఎటువంటి చర్యలకు పాల్పడవద్దని సప్లమెంటరీలో పరీక్షలు రాసుకుని సత్ఫలితాలు వచ్చునని ఇంటర్ ఫలితాల నేపథ్యంలో ఎస్ టి యు రాష్ట్ర నాయకులు ఆదినారాయణ రెడ్డి విద్యార్థులకు సూచించారు.

## సామాజిక విప్లవకారుడు జ్యోతి రావుపూలే

**జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఉదయభాను**

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్11 సూర్య న్యూస్ :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా శ్రీ జ్యోతి రావుపూలే గారి 198 జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని కమల



థియేటర్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా జ్యోతి భాయి పూలే విగ్రహానికి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అవిభక్త భారత దేశంలోనే అంటరానితనం, సామాజిక రుగ్మతలపై పోరాడిన తొలి తరం సామాజిక విప్లవయోధుడు, బాలికలు, మహిళల విద్యా వికాసం కోసం, వితంతువుల హక్కుల కోసం కృషి సల్పిన గొప్ప సంఘ సంస్కర్త శ్రమహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిత్యవసర ధరలు వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున**

**రాయదుర్గం ఏప్రిల్ 11 సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం కొనసాగిస్తాం.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు కార్మిక వ్యతిరేక విధానాలు.రైతు వ్యతిరేక విధానాలు.అవలంబిస్తూ ఉంది. మూడవసారి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కూడా గతంలో మాదిరిగానే ప్రభుత్వం పాలన సాగిస్తుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ కూడా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నోచుకుంటుందని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులకు వచ్చి సంవత్సరం దాటినప్పటికీ కూడా ఎక్కువగానిధులు ఇవ్వడం లేదు. అన్ని విధాలుగా నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కూటమిలో ఉన్నటువంటి కేంద్ర బిజెపి ప్రభుత్వం. రాయలసీమ ఉత్తరాంధ్రకు ప్రత్యేక నిధులు ఇవ్వాలి. విశాఖ ఉక్కు కర్మాగారనికి ప్రత్యేక ఘనులు ఏర్పాటు చేయాలి ప్రైవేట్ పరం కాకుండా కాపాడాలి, దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది ఉద్యోగాలు భర్తీ చేయడంలో ప్రభుత్వం ఏమాత్రం కూడా ముందుకు రావడం లేదు అదే విధంగా రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలి అనేక సంవత్సరాలుకష్టపడి ఉద్యమాలతో సాధించుకున్న 47 కార్మిక



చట్టాలను నాలుగు కోడ్లుగా చేసింది. విద్యుత్ ధరల పెంపు నిత్యవసర వస్తువుల ధరల పెంపు వ్యవసాయ ఎరువుల పెంపు విద్యారంగంలో దేశవ్యాప్తంగా ఫీజులు పెంపు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపు ఈల అనేక రకాలుగా విపరీతంగా పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజల రక్తాన్ని తాగుతున్నారు ప్రజలు జీవించే విధానాన్ని కూడా చివరకు ఆలోచించాల్సిన పరిస్థితి నేల్కొంది కేంద్ర ప్రభుత్వ విధానాలతో ప్రజానీకం ఇబ్బందులతో అల్లాడుతూ ఉంది సామాన్య మధ్య తరగతి రైతు అప్పులు కూడా తీర్చలేని పరిస్థితి కానీ ప్రభుత్వమేమో ప్రపంచ బ్యాంకులకు ఎగనామం పెట్టినటువంటి వారి రుణాలు లక్షల్లో మొండి బకాయిల కింద మాఫీ కానీ పేద రైతు అప్పు తీర్చకపోతే ఇంటికి నోటీసులు ఇదెక్కడి పాలన అని మేము ప్రశ్నిస్తున్నాం కావున ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని రకాలుగా ప్రజలకు అనుకూలంగా సామాన్య మధ్యతరగతి పేదవాడు జీవించే విధంగా నిబంధనలు తీసుకురావాలి ధరలను తగ్గించాలి ప్రజలను ఆదుకోవాలి ప్రజా సమస్యల కోసం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు కూడా పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం సిపిఐ పార్టీగా డిమాండ్ చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న ఏఐవైఎఫ్ నాయకులు నాగయ్య, గంగాధర్ సిపిఐ నాయకులు, రుద్ర, సర్మస్, దినకర్ తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే...
# జయంతి వేడుకలు

**కొత్తపేట ఏప్రిల్ 11సూర్య న్యూస్:** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో జ్యోతిరావు పూలే 198 వ



జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ పూలే మహారాష్ట్ర లో సతార జిల్లాలో 1827 ఏప్రిల్ 11 తేదీన జన్మించారు, అని అన్నారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసంస్కర్త . ఈయన భార్య సావిత్రి భాయి భారతదేశంలో మహిళ విద్యకు మార్గదర్శకులు. జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలకు తోడుగా అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారు ఈయన నవంబరు 28 తేదీన 1890 లో స్వర్గస్తులైనారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే
# జయంతి వేడుకలు

**హిందూపురం ఏప్రిల్ 11సూర్య న్యూస్:** బడుగు బలహీన ప్రజలకోసం విశేష కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తమునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మహాత్మా జ్యోతి రావు



పూలే జయంతి సందర్భంగా హిందూపురం పట్టణం స్థానిక సూగురు నందు ఉన్న మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్ పర్సన్ డి .ఈ.రమేష్ కుమార్, సత్య సాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొల్లకుంట ఆంజినప్ప ,మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ అన్ని రకాలుగా అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతియై, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, సామాజిక కార్యకర్త, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, అంటరానితనం ,కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు మరియు అణగారిన కుల ప్రజలకు విద్యను అందించిన గొప్ప సంస్కర్తని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీశ్ కుమార్, అంజలి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బెవన హల్లి ఆనంద్, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, లీగల్ సెల్ అధ్యక్షుడు శివ శంకర్, టీడీపీ నాయకులు భాస్కర్ (బాచి), అమర్ నాథ్, నెట్టప్ప, వెంకటేష్, ప్రెస్ వెంకటేష్, దుర్గా నవీన్, డైమండ్ బాబా, సుమో సేనా, మురళీ దేశాయ్, అంజాద్, రవీంద్ర, బుస ప్రసాద్, రవి, అంజి, కిరికెర మాజీ సర్పంచ్ రాము, బీజేపీ నాయకులు ఆదర్శ్, పార్థ సారథి, టిడిపి తెలుగు మహిళా నాయకురాలు వెంకటలక్ష్మి, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగిన ఎన్ఎంయు ఏ ఆధ్వర్యంలో
# ఉద్యోగ భద్రత కల్పించాలని ధర్నా

**హిందూపురం ఏప్రిల్ 11సూర్య న్యూస్:** ఏ పి పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ హిందూపురం డిపో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండవ రోజు శుక్రవారం హిందూపురం డిపో ఆవరణములో



మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి .రాజా రెడ్డి నాయకత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూఉద్యోగులకు భద్రతను కల్పించే 1/2019 సర్క్యులర్ను వెంటనే అమలు చేయాలి అక్రమ సస్పెన్షన్లు,రిమూవల్ లు వెంటనే ఆపాలి గత నాలుగుసంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలి గ్యారేజ్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు వెంటనే పరిష్కరించాలిసిక్ లీవులకు పూర్తి జీతం చెల్లించాలి ,114 జీవో ప్రకారం నైట్ అవుట్ అలవెన్సులు 150 నుంచి 400 వరకు చెల్లించాలి.ఈ హెచ్ ఎస్ స్థానంలో పాత వైద్యవిధానంపునరుద్ధరించాలి ,రాష్ట్ర కమిటీ ఇచ్చిన మేమరాండంలోని పై సమస్యలు పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ రీజనల్ జాయింట్ సెక్రెటరీ ఏ. విజయలక్ష్మి , రీజినల్ ఉపాధ్యక్షులు వలీసాబ్ ,డిపో అధ్యక్షులు రంగనాథ్ ,డిపో కార్యదర్శి వెంకటేష్ , డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్ , గ్యారేజ్ అధ్యక్షులు రాంప్రసాద్, గ్యారేజ్ కార్యదర్శి రవికుమార్ , ఇతర ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది.

## వసతి గృహాలను సందర్శించిన వైద్యబృదం

**చౌడేపల్లి ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** పట్టణంలో గల వెనుకబడిన సంక్షేమ సంఘం, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి గృహాలను వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ సందర్శించారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, చేతులు కడుగు పద్ధతి వివరించారు. పౌష్టికాహారం తీసుకోవాలని, దోమలు వలన కలుగు ఐదు రకాల జ్వరాలు,ఈగల వలన కలుగు మూడు రకాల జబ్బులు, ఎండా కాలంలో కలుగు వడదెబ్బ గురించి పిల్లలకు తెలియజెప్పారు.ఒత్తిడి లేకుండా పరీక్షలు ఎలా వ్రాయాలో తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వైజర్ బహువుద్దీన్, ఆరోగ్య, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.


# వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉంది

**కుందనగుర్తి వివాహ వేడుకల్లో రాజకీయ సందడి.... ప్రజల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటా ....ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి.వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజల ఆశీర్వాదం







మెండుగా ఉందని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కుందన గుర్తి గ్రామంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు కుందన గుర్తి నాగప్ప అన్న కుమారుడు ప్రతాప్ వివాహ వేడుకలకు ఎమ్మెల్యే విరుపాక్షితో పాటు ఆలూరు నియోజకవర్గం లోని 6 మండలాల ప్రజాప్రతినిధులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలో లేనప్పటికీ ప్రజల ఆశీర్వాదం తగ్గలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా ప్రజలు తండోపతండాలుగా హాజరై జగన్మోహన్ రెడ్డికి జేజేలు పలుకుతున్నారు అన్నారు. దీనికి ఉదాహరణ మొన్న అనంత పురం జిల్లా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన అన్నారు. దీంతో జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయం వైసిపి పార్టీని నమ్ముకుని పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరగడం ఖాయమన్నారు. వైసీపీ పార్టీలో పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు హోదా ఉంటుందన్నారు. ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటా అని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏ గ్రామంలో ఏ కార్యకర్తకు ఏ పని కావాలన్నా తనకు ఫోన్ చేస్తే రాత్రింబగళ్లు వారి పని చేయుటకు తాను ఉంటానని గుర్తు చేశారు. అధికారం లేదని వైసిపి ఏ కార్యకర్త అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. అనంతరం వివాహ వేడుకలకు హాజరైన వైసీపీ నాయకులు అధిక సంఖ్యలో ఎమ్మెల్యేతో సంప్రదింపులు రాజకీయ చర్చలు జరిగినట్లు సమాచారం. ప్రతి ఒక్కరూ ఓపికతో కష్టపడండి భవిష్యత్తు ఉంటుందని ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే వివరించినట్లు తెలిసింది. అనంతరం వైసిపి నాయకుడు కుందనగుర్తి నాగప్ప ఎమ్మెల్యే విరుపాక్షిని ప్రత్యేక ఆహ్వానం పలికే శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించే సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ ఆరు మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

సూర్య

శనివారం 12 ఏప్రిల్, 2025

## ఘనంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి...
# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**పామిడి ఏప్రిల్ 11 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి జ్యోతిరావు పూలే చిత్రపటం కు శుక్రవారం చిత్రపటానికి పూలమాలను వేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ



నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త స్త్రీలకు విద్య నేర్పించాలని దృఢ సంకల్పంతో తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించి మరియు సావిత్రిబాయి పూలే ద్వారా మహిళలకు చదువు నేర్పించడం జరిగినది సతీసహగమనమును నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారు వెట్టిచాకిరి నిర్మూలించి కార్మికులకు రోజు ఎనిమిది గంటలు పని చేసేటట్లు ఆయన అమలులోకి తేవడం జరిగినది అంటరానితనమం నిర్మూలించడానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాల నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

## సిఎమ్ఆర్ఎఫ్ చెక్కుల పంపిన చేసిన
# కాంగ్రెస్ నాయకులు

**మహబూబాబాద్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశానుసారం సింగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 2 లక్షల 45 వేల




రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు చాట్ల స్వరూప రాణి కి 30 వేలు,బానోత్ సువాలికి 20వేలు, చుంచు సరస్వతి 24వేలు,బానోత్ వల్య 51వేలు, కొండపల్లి రాజు 60వేలు,వడ్లమూడి మహేష్ 60వేలు అందించారు..ఈ కార్యక్రమంలో సింగారం గ్రామ యువ నాయకుడు సపవత్ రాందాస్ నాయక్, గ్రామ అధ్యక్షుడు గంగావత్ రవి నాయక్, మాజీ ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్,చాట్లా వెంకన్న,చెరుకుపల్లి రవి,భానోత్ చంద్రు,బాధవత్ లాల్య,గంగావత్ భీముడు, కొత్తపల్లి సీతారాములు,గంగావత్ రాంకీ, గుగులోత్ మహేష్, గుగులోత్ వీరన్న,బాధవత్ గణేష్,చుంచు రాంబాబు, జినుగు వెంకన్న,కొండ్ర వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆద్వర్యంలో 198 వ పూలే
# జయంతి వేడుకలు

### కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు పూలే దంపతులకు భారతరత్న అవార్డు ఇవ్వాలి


**కొత్తపేట ఏప్రిల్ 11సూర్య న్యూస్:** మహాత్మా జ్యోతిరావుపూలే 198 వ జయంతిని పురస్కరించుకొని కొత్తపేట మండల అద్యక్షులు సంపత్తి కనకేశ్వరావు ఆద్వర్యంలో



జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర కార్య వర్గసభ్యులు పాలూరి దత్యానందం పాల్గొని పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. పాలూరి మాట్లాడుతూ భారతీయ సామాజిక కార్యకర్త, కులవ్యతిరేక సంఘసంస్కర్త, రచయిత పూలే బడుగు బలహీన వర్గాల కొరకు వారి కృషి అమోఘమని,అణగారిన కులప్రజలకు విద్యను అందించారని,దిగువకులాల ప్రజలకు సమానహక్కులు పొందేందుకు సత్యశోదక్ సమాజ్ ను స్దాపించారని,మహిళా విద్యకు మార్గదర్శకులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసారని అన్నారు. 1988లో మహాత్మా బిరుదాం కితులయ్యారని పేదలకోసం వారి దంపతుల కృషి అమోఘమని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సబ్యులు మద్దింశెట్టి శ్రీనువాస్,ఆర్ ఎస్ ఎస్ ఖండప్రముఖ్ తురగా ఆంజనే యులు,మండల ఉపాధ్యక్షులు బిళ్ల పరంశెట్టి,బల్లా మూలాస్వామి,పాలాటి మాధవస్వామి,నల్లా శ్రీరామ్,కడుపూడి దావీదురాజు,అన్యం సత్యనారాయణ, పెన్నాడ నారాయణరావు, కిరణ్ నాయుడు, బుర్రా ఆంజనేయులు అజ్జవరపు సత్యనారాయణ, బండారు రామచంద్రరావు, ఇసికబట్ల వేంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యం

**రాయదుర్గం ఏప్రిల్ 11 సూర్య న్యూస్** రాయదుర్గం టిబి యూనిట్ లో, డాక్టర్ రమేష్ రాయదుర్గం టిబి యూనిట్ వైద్యాధికారి క్షయ వ్యాధి సంక్రమణ పరీక్ష , సి వై – టీబీ



చర్మ పరీక్ష. క్షయ సోకిన రోగి తో పాటు నివసించే వ్యక్తులకి చేయు పరీక్ష. ని ప్రారంభించారు, అలాగే ఈ పరీక్ష గురించి అవగాహన కలిగించారు, క్షేత్రస్థాయి లో ఈ పరీక్ష ని సమర్ధవంతగా అమలు అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు, ఈ కార్యక్రమము లో టీబీ ల్యాబ్ సూపర్వైజర్ ఎం. కే. సత్యనారాయణ మాట్లాడుతూ క్షయ ని నిర్మూలించే కారక్రమములో భాగంగా భారత ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన ఈ పరీక్ష చాలా ఉపయోగపడుతుంది అని తెలియ చేసారు మరియు టిబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి. శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ ఈ పరీక్షలో సంక్రమణ నిర్ధారణ అయితే టీబీ జబ్బు రాకుండ ముందస్తుగా వాడే మందులని ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది అని తెలియ చేసారు ఈ కార్యక్రమములో ల్యాబ్ టెక్నీషియన్ ఎం.కే .జీ సురేష్ బాబు, టీబి హెల్త్ విజిటర్ ఏ. శశికళావతి, మరియు రాయదుర్గం ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరును పారిశ్రామికంగా..
# అభివృద్ధి చేయడానికి సహకరించండి

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి

**ఏలూరు/ ఆగిరిపల్లి ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** పార్లమెంట్ నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో జీరో పావర్టీ– పీ4 ప్రారంభోత్సవ ప్రజావేదిక కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన అన్ని వనరులు అందుబాటులో ఉన్నాయని, భూముల ధర ఎక్కువగా ఉండటం వల్ల పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములను కేటాయించేందుకు ప్రభుత్వం సహకరించాలని ఎంపీ మహేష్ కుమార్ కోరారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవకాశం ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. అలాగే సాగు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. "ఎక్కడో వ్యాపారం చేసుకుంటున్న మా నాన్న పుట్టా సుధాకర్ యాదవ్ గారిని టీటీడీ చైర్మన్ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది, బీసీ సామాజిక వర్గానికి చెందిన మా నాన్న సుధాకర్ యాదవ్ గారిని టీటీడీ చైర్మన్ చేయడం అంటే ఆషామాషీ కాదని, బీసీలను రాజకీయంగా పైకి తీసుకురా వాలనే సదుద్దేశం తోనే ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు గారు అవకాశం కల్పించారు. అలాగే కడప జిల్లాలో మూడుసార్లు అసెంబ్లీ టికెట్టు ఇచ్చి సుధాకర్ యాదవ్ గారిని ఎమ్మెల్యేను చేశారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నన్ను ఎక్కడి నుంచో తీసుకొచ్చి ఏలూరు ఎంపీగా పోటీ చేయించి గెలిపించారు. మంచి మంచి కార్యక్రమాలు మా అందరితో ముందుండి నారా చంద్రబాబు నాయుడు గారు చేయిస్తున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు గారిని ఆదర్శంగా తీసుకున్న యువనేత నారా లోకేష్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల వ్యవధిలోనే నాలుగు లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టే పరిశ్రమలు రాష్ట్రాన్ని తీసుకొచ్చారని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం అమలు జరుగుతున్నాయి అంటే ఎన్డీఏ కూటమిలో ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యపడిందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గతంలో టన్ను 13 వేలు ఉన్న పామాయిల్ ధర ఈ రోజు 21 వేలకు గిట్టుబాటు ధర తీసుకువచ్చామని ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు.

# పౌష్టికాహార పక్షోత్సవాలు



**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్11 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నియోజక వర్గం పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో శు క్రవారం నాలుగవ అంగన్వాడి సెంటర్లో గర్భిణీలకు, బాలింతలకు పరిశుభ్రత,ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. హ్యాండ్ వాష్ ప్రాముఖ్యత గురించి తెలియజేసారు. కౌమార దశలో ఉన్న గర్భిణీలకు రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు,పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**దేవరపల్లి ఏప్రియల్ 11సూర్య న్యూస్** మండల పరిషత్ కార్యాలయము నందు మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భముగా ఆయన యొక్క జయ%శీ%తి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము లో మండల పరిషత్ అధ్యక్షులు కెవికె



దుర్గారావు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. వేణు గోపాలరెడ్డి మరియు ఎంఈఓ తిరుమల దాస్ పరిపాలన అధికారి శాంతీ దేవరపల్లీ మండల నాయకులు పత్స గోపాల్ కమిశెట్టి దుర్గారావు గారు ఇతర నాయకులు దేవరపల్లి పంచాయతీ కార్యదర్శి నిట్ట రవికిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కెవికె దుర్గారావు జ్యోతి రావు పూలే గురించి వివరిస్తూ ఆయన ఒక భారతీయ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త మరియు రచయిత అని ఆయన కృషి అనేక రంగాలకు విస్తరించింది, వాటిలో అంటరానితనం మరియు కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలు మరియు అణగారిన కుల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి ఉన్నాయి. పూలే 1848లో పూణేలోని తాత్యాసాహెబ్ భిడే నివాసం లేదా భిడేవాడలో బాలికల కోసం తన మొదటి పాఠశాలను ప్రారంభించారు అని ఆయన గొప్ప సంఘ సంస్కర్త అని మండల పరిషత్ అధ్యక్షులు వారి యొక్క గొప్ప తనన్నీ మరియు ఆయన యొక్క గుణగణాలు కొనియాడారు.

## రుద్ర సేవా సమితి ఆధ్వర్యంలో బయ్యారం మండలంలో
# సేవ కార్యక్రమాలు

**మహబూబాబాద్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్ధనపురం గ్రామానికి చెందిన రుద్ర సేవా సమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవ





కార్యక్రమాలు బయ్యారం మండలంలో విస్తరిస్తున్నారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతు జంపాల పిచ్చయ్య (85) మృతి చెందారు. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ,రుద్ర సేవా సమితి,రుద్ర ఫ్రెండ్స్ యూత్ తరుపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కేజీల బియ్యం ఆ కుంటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారినవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

### వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు


**జగ్గయ్యపేట ఏప్రిల్11 సూర్య న్యూస్ :** అణగారినవర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ



ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. జగ్గయ్యపేట పట్టణం లోని విజయవాడ రోడ్డులో గల జ్యోతిరావ్ పూలే 199 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి స్థానిక వైయస్ఆర్ సీపీ నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అన్నారు. మహిళలు, అట్టడుగువర్గాల ఆత్మగౌరవ పోరాటానికి విద్యనే ఆయుధంగా అందించిన పూలే ఆశయసాధనకి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.బి ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, ఉపాధ్యక్షులు దివ్వెల రామారావు, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు లాహోరి బద్దు నాయక్, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, వేముల మల్లేశ్వరరావు, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు చల్లా సుశీల, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజున్నిసా ఫిరోజ్ ఖాన్, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు,మాజీ అధ్యక్షులు మందవ శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ ప్రచార విభాగం అధ్యక్షులు గోగుల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తరగతులు నిర్వహించని కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కళాశాలలపై...
# చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్‌యు

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 11 సూర్య న్యూస్** అఖిల భారత విద్యార్థి సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రవేట్ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా ఉన్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని, ప్రవేట్ మరియు కార్పొరేట్ జూనియర్ కళాశాలలు మొదటి సంవత్సరం విద్యార్థుల నుండి అడ్మిషన్లు మాత్రం చేసుకుంటూ విద్యార్థుల నుండి వేలా రూపాయల నుండి మరియు లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ ఉన్న జిల్లాలో ఆర్ఐఓ జూనియర్ కళాశాలలో తరగతులు నిర్వహించకుండా ఉన్నా కూడా ఏమాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడం సరైన విధానం కాదన్నారు ప్రవేట్ మరియు కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను ఎక్కడ పాటించకుండా జూనియర్ లెక్చరర్ లను సిబ్బందిని కాన్వాసింగ్ చేపించుకుంటూ పన్నెండు నెలల వేతనం ఇవ్వకుండా సిబ్బంది చేత పనిచేపిచ్చుకుంటూ ఉన్నాయి. ప్రభుత్వ నిబంధన లను పాటించకుండా ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా ఉన్నటువంటి జూనియర్ కళాశాలల యొక్క గుర్తింపు రద్దు చేయాలని ఆయన అన్నారు ఆర్ఐఓ గారు జిల్లా స్థాయిలో జూనియర్ కళాశాలలోఎక్కడ తరగతులు నిర్వహించకుండా ఉన్నా కూడా చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తూ ఉన్నారో అర్థం కాలేదని వారు సందర్భంగా తెలియజేశారు. ఆర్ ఐ ఓ తరగతులు నిర్వహించని కళాశాలలను తనిఖీ చేసి నోటీసులు జారీ చేయాలని కాకుండా ఎక్కడ ప్రత్యక్షంగా పరిశీలన చేయకుండా ప్రైవేటు యాజమాన్యాలకు వత్తాసు పలుకుతూ ఇంటర్మీడియట్ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కే విధంగా సాక్షాత్తు ఆర్ ఐ ఓ గారే వ్యవహరిస్తున్నారువాటి వివరాలను ప్రభుత్వానికి చేరవేసే విధంగా చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా ప్రవేట్ మరియు కార్పొరేట్ కళాశాలలో ఎటువంటి మౌలిక సదుపాయాల లేనప్పటికీ ఫీజులు మాత్రం లక్షల్లో వసూలు చేస్తున్న అధికారులు నిమ్మకు నెరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు కరెక్ట్ అని వారు సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే ఎక్కువ మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ఉన్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేసవి కాలంలో ఉదయం నుండి సాయంకాలం వరకు విద్యార్థులు ఉండాలి కాబట్టి వారికి మౌలిక సదుపాయాలు కల్పించాలని వారి సందర్భంగా తెలియజేశారు. ఇంటర్మీడియట్ అధికారులు ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలను పాటించని జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకొని తరగతులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా స్థాయిలో ప్రత్యక్ష ఆందోళనకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప పట్టణ అధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.




EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఘనంగా శ్రీ పోతులింగేశ్వర స్వామి ఉచ్చాయం

**హొళగుంద ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండలంలోని గజ్జహళ్లి గ్రామంలో వెలసిన శ్రీ పోతులింగేశ్వర స్వామి రథోత్సవంలో భాగంగా ఒకరోజు ముందు నిర్వహించబడే



ఉచ్చాయం విశేష భక్త జన సందోహం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఉత్సవ ఏర్పాట్లు కోసం సర్పంచ్ తనయుడు గిరిమల్ల, పంచాయతీ సెక్రటరీ రంగస్వామి మరియు తదితరులు పోతు లింగేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా గ్రామంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులను చేపట్టారు. సాయంత్రం అశేష భక్తుల నడుమ పోతులింగేశ్వర స్వామి దేవాలయం నుండి బసవన్న గుడి వరకు ఉచ్చాయాన్ని లాగే చప్పట్లతో సందడి చేశారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమం లో భాగంగా స్వామివారి ఉత్సవ మూర్తులను గ్రామం పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు


**తాళ్లపూడి ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో శుక్రవారం



నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలియజేసారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పూలే చిత్ర పటం వద్ద ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు పూలే గురించి వివరించారు జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్త ఉద్యమ కారుడు, సంఘసంస్కర్త ఈయన 1827 ఏప్రిల్ 11న పూణేలో మాలి కులంలో జన్మించాడు ఈయన తండ్రి గోవిందరావు పూల వ్యాపారం చేయడం వల్ల వీరి ఇంటిపేరు పూలేగా మారి పోయింది చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానం సంపాదించాడు అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు స్త్రీ జనోద్ధరణ కొరకు కృషి చేశాడు దిగువ కులాల ప్రజలు సమాన హక్కులు పొందడం కొరకు సత్య శోధక్ సమాజం ఏర్పాటు చేసాడు మహిళలకు, తక్కువ కులాల వారికి చదువు అందడంలో విశేష కృషి చేశాడు వితంతు గృహాలను నడిపాడు శివాజీ అంటే ఈయనకు చాలా ఇష్టం.బాల్య వివాహాలను వ్యతిరేకించాడు వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించాడు శ్రామిక ప్రజల కోసం రాత్రి బడిని స్థాపించాడు స్త్రీ పురుషుల మధ్య లింగ వివక్షతను వ్యతిరేకించాడు 12 గంటల పని దినం, ఆదివారం సెలవు కొరకు పోరాటం చేసాడు సమాజ రుగ్మతలను రూపుమాపడం కొరకు విశేష కృషి చేసాడు మహాత్మా అని పిలువ బడ్డాడు అని చెప్పారు ఈయన పోరాటాలు అందరూ ఆచరించటగినవి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయా కుమారి, మ. భో.కార్మికురాలు వరలక్ష్మి, విదార్థులు ఉన్నారు.

## ఘనంగా 25 జంటలు సామూహిక వివాహాలు

**కౌతాళం ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని మదిరే పొదలకుంట గ్రామంలో సామూహిక వివాహాలు జరిగాయి. ఈ వివాహాలకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం



పార్టీ నాయకులు పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మరియు రాఘవేంద్ర రెడ్డి మరియు జనసేన పార్టీ లక్ష్మణ్ హాజరై 25 జంటలైన నూతన వధూవరులు ఆశీర్వదించారు. మండలం మదిరి పోదులకుంట గ్రామంలో వెలసిన ఉటకనూరు బసవేశ్వర స్వామి మఠం లో మఠం పీఠాధిపతి పంపారెడ్డి తాత అధ్వర్యంలో ఘనంగా 25 జంటలకు సామూహిక వివాహాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో వివిధ మఠలు పీఠాధిపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ మఠం పెద్దలు శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భరత్వాజ్ శేట్టి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి బాపురం శివ మోహన్ రెడ్డి, జిల్లా కార్యనిర్వహణాధికారి కోట్రేష్ గౌడ్, రమేష్ గౌడ్, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు,సిద్దు, ఈరప్ప, దోడ్డన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## సూర్య ఘర్ పథకాన్ని... సద్వినియోగం చేసుకోండి

సూర్య ఘర్ పథకాన్ని వివరిస్తున్న అధికారులు

**రుద్రవరం ఏప్రిల్ 11 సూర్య న్యూస్** సూర్య ఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి నాగరాజు, ఎంపీడీవో భాగ్యలక్ష్మి శుక్రవారం



మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో సూర్య పథకంపై అవగాహన కార్యక్రమాన్ని సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల వారికి కేంద్ర



ప్రభుత్వం ఉచితంగా సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవచ్చని ,వెనుకబడిన తరగతులకు 30% శాతం సబ్సిడీస్తుందని తెలిపారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోలార్ పథకం కావలసిన వారు స్థానిక విద్యుత్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగరాజు, విశాఖ ఏ ఈ అనిల్ ,విద్యుత్ సబ్ ఇంజనీర్ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు ,ఇంజనీర్ అసిస్టెంట్లు , విద్యుత్ సిబ్బంది సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**రుద్రవరం ఏప్రిల్ 11 సూర్య న్యూస్** రుద్రవరం ఆదర్శ పాఠశాల లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం పీ. డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. 1873 సెప్టెంబరు 24న, పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ చేశారు. ఈ సంఘంలో అన్ని మతాలు కులాలు (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా అభివర్ణించారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా




విద్యకు మార్గదర్శకులని వారు అభిప్రాయపడ్డారు. మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడని పూలే బాలికల కోసం మొట్ట మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించి మహిళల ఎదుగుదలకు కృషి చేశారని తెలియజేశారు, వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారని భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో మహాత్మ జ్యోతిరావు సావిత్రిబాయి పూలే అని అభిప్రాయపడ్డారు. వెనుకబడిన అణగారిన వర్గాల మహిళల కోసం వీరు చేసిన కృషి వెలకట్టలేనిదని విద్యార్థినీ విద్యార్థుల,యువతి యువకులు వీరి ఆశయ అడుగుజాడల్లో నడవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ,ఉపాధ్యాయ బృందం,వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ కిరణ్ కుమార్,ఎస్తేర్ జోసి ,సతీష్, వసుంధరా, జ్యోత్స్న,సుధాకర్,ఖలీల్,రఫీ,రాజ్ నారాయణ, శిరీష బాయి,చవాన్, మధు, ఐజాక్ ,అను రాధ, విజయ లక్ష్మి, లలిత,హరి,జ్యోతీ ప్రియ నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంపదాహల్ గ్రామంలోపోషణ... పక్వాడ పౌష్టికాహార పక్షోత్సవం

**సి.బెళగల్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్** మండలంలోని కంపదహాలు గ్రామంలో అంగన్వాడి సెంటర్ 3 నందు పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్వాడ పౌష్టికాహార పక్షోత్సవం ర్యాలీ అంగన్వాడి సూపర్వైజర్ మల్లేశ్వరి నిర్వహించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలతో ఈ పక్షం రోజులు ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లల పట్ల సంరక్షణ శ్రద్ధ వహించుట పిల్లలలో




పౌష్టిక ఆహార లోపాన్ని నివారించడం పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి వివరిస్తూ గర్భిణీ స్త్రీలకు పెరుగుదల పర్యవేక్షణ రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల పెరుగుదల పర్యవేక్షణ మరియు పిల్లలకు కేవలం తల్లిపాలను ప్రోత్సహించటం మరియు గర్భవతులు కు రక్తహీనత గురించి ఆహార అలవాట్లు చిరుధాన్యాలతో కూడిన పరిపూర్ణమైన ఆహార వంటకాల గురించి వివరించారు ప్రభుత్వము అందించే గుడ్లు పాలు చిక్కిలు ఖర్జూర అటుకులు బెల్లం రాగి పిండి బియ్యము బ్యాలు నూనె మొదలగునవి గర్భిణీలకు, బాలింతలకు ,పిల్లలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపదాహల్ గ్రామ అంగనవాడి కార్యకర్తలు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు

**హొళగుంద ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో ఎం పి యు పి కన్నడ పాఠశాలలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కేగిరి పూల చిత్రపటానికి



పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కుల వివక్ష వ్యతిరేకంగా పోరాటం సాగించి మహిళల సాధికారత కోసం మహిళా చదువుకు సీఎంతో కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే భార్య సావిత్రిబాయి పూలే కు చదువు చెప్పి మహిళలకు ఇకనుండి విద్యాభ్యాసం అందించాలని చెప్పి, మహిళల కోసం 1848 పాఠశాలలను ప్రారంభించిన ఘనత మహాత్మ జ్యోతిరావు పూలేదని అన్నారు. విద్యార్థులు మహాత్మ జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుచరిత శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవీ దేవి ఆలయం లో ప్రత్యేక పూజలు



**చౌడేపల్లి ఏప్రిల్ 11సూర్య న్యూస్:** మండలం లోని పుదిపట్లలో వెలసి వున్న వైష్ణవీ దేవి ఆలయం లో ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతా భిషేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారి నిదర్శించుకున్నారు. ఆమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు


**రాజమహేంద్రవరం రూరల్ ఏప్రిల్ 11సూర్య న్యూస్:** బొమ్మూరు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి,సంఘ సంస్కర్త,సమ సమాజ స్థాపనకు అహర్నిశలు పోరాడిన దిశాలి,సామాజిక అసమానతల మీద అలుపెరగని పోరాటం



చేసిన అణగారిన వర్గల వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త భరతమాత ముద్దుబిడ్డ,స్ఫూర్తిప్రదాత,మహాత్మా జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో అంగాడ సత్య ప్రియ, పెయ్యాల రాజేష్,మద్దాల అను,త్యాగ రాజు, చాప రాజా,ఓడూరి రాంకీ,కంభం రామా రెడ్డి,చింతపర్తి రాంబాబు,ముత్యాల పోసికుమార్,తోడేటి రాజా,సింహాద్రి రామలక్ష్మి, చప్పటి జ్యోతి,పసుపులేటి దేవి,కాకులపాటి కుమార్,రాయుడు కాకా,గొర్రెల రమణ,కోల్లి నానీ,బొక్క రాహుల్,కల్లూరి చైతు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీవోను సన్మానించిన... తెలుగుదేశం పార్టీ నాయకులు

**యాడికి ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని నూతన ఏపీఓ మద్దిలేటిని తెలుగుదేశం మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ఉపాధి కూలీలందరికీ పని దినాలు కల్పించాలని కోరారు. పనిచేసే



చోటు కూలీలకు సౌకర్యాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి,చాంద్ భాష, చందు, ఫిరోజ్, వెంకటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.


# నియోజకవర్గంలో అర్హులైన పేద మైనార్టీలందరికీ ప్రభుత్వ పథకాలు

**ఈద్గాలో శాశ్విత నీటి సమస్య పరిష్కరించిన మంత్రి...ఈద్గాకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు**

**రాష్ట రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**అన్నమయ్య బ్యూరో ఏప్రిల్ 11 సూర్య న్యూస్** రాయచోటి నియోజకవర్గంలో ఉన్న అర్హులైన పేద మైనార్టీలందరికీ రేషన్ కార్డులు, ఇల్లు, పెన్షన్ లు మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణం, పాత రాయచోటిలోని పాత ఈద్గా నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరుకు మోటార్ బిగించి ఈద్గాలో నీటి సమస్య పరిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని నియోజక వర్గాలలో కెల్లా రాయచోటి నియోజకవర్గంలో ఎక్కువ మంది మైనార్టీ సోదరులు నివసిస్తున్నారని ఇలాంటి మన రాయచోటి నియోజకవర్గంలోని మైనార్టీలందరికీ ప్రభుత్వపరంగా అందాల్సిన పథకాలన్నీ వారి ముంగిటకు తీసుకెళ్లి మైనార్టీల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అతి పురాతనమైన ఈద్గా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. రాయచోటి పట్టణంలో 75 నుంచి 80 శాతం మంది ముస్లింలు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారని అలాంటి వారందరికీ ప్రభుత్వ





పరంగా అందాల్సిన పథకాలన్నీ వారికి అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో అర్హులైన పేదలకు ఎవరికి ఇల్లు దక్కలేదని నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రతి ఒక్కరు ఇల్లు మంజూరు చేయాలని అర్జీలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిజమైన పేదలందరికీ ఈ ప్రభుత్వంలో ఇంటి స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రేషన్ కార్డుల సమస్య కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. చిన్నమండెం హెడ్ క్వార్టర్ నందు ఉన్న పాత మసీదు నందు చిన్న ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు వచ్చే మే, జూన్ మాసంలో శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి రాయచోటి నియోజకవర్గంలోని హిందూ, ముస్లింలు కలిసిమెలిసి జీవించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని అల్లాను ప్రార్థించడం జరిగిందన్నారు. అనంతరం ఈద్గానందు మంత్రి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం మత పెద్దలు,టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 12 ఏప్రిల్, 2025

# మహాత్మ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



**ఆలూరు రూరల్ ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** యువత మహాత్మా జ్యోతిరావు పూలే ను ఆదర్శంగా తీసుకొని సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని ఆలూరు లోని తుంబలబీడు ఎంపీపీ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల నందు మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శంకర్ ఉపాధ్యాయులు బంటునహాలు నాగరాజు, రమణారెడ్డి, సూర్య నారాయణ, విజయ్,అభి, గ్రామస్తులు షణ్ముఖ,శివ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి జన్మదినోత్సవ వేడుకలు





**పులివెందుల ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** పట్టణంలోని కోతి సమాధి సమీపంలో ఉన్న శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం అయ్యప్పస్వామి జన్మదినోత్సవం సందర్భంగా ఆలయ నిర్వాహకుడు, గురుస్వామి వెంకట్రామిరెడ్డి అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున 5గంటల నుండి పంచామృతాభిషేకంతోపాటు తోమాల అలంకరణ, విశేష పూజలు, హెూమాలు నిర్వహించారు. అయ్యప్పస్వామి ఉత్సవ మూర్తిని మహా కుంభ నివేదన సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.సాయంత్రం 6గంటలకు భక్తిశ్రద్ధలతో స్వామియే శరణం, అయ్యప్ప స్వామి శరణం అంటూ భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు.

# జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్త..

**జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పుట్టపర్తి ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మహాత్మా జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్త ,మంచి రచయిత అని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శుక్రవారం అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న పూలే విగ్రహానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కులవివక్ష అంటరనితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. పూలే భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి 1848లో బాలికల విద్య కోసం ప్రత్యేకంగా పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు అంతేకాకుండా 18 73లో సత్యశోధక్ సమాజ్ అనే సామాజిక సంస్థను ప్రారంభించి కుల వివక్ష లింగ అసమానతలకు వ్యతిరేకంగా పోరాడడానికి ప్రజల్లో ఒక చైతన్యాన్ని తీసుకొచ్చారని తెలిపారు ఇలాంటి మహనీయుల చరిత్రను ప్రతి ఒక్కరు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఎనలేనివని ఆయన బాటలో మనమందరం నడుద్దామని పిలుపునిచ్చారు .ఆయనకు ఘన నివాళులు అర్పిద్దామని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు కూటమి పార్టీల నాయకులు రామకృష్ణ ఓబుల్ రెడ్డి ,శివారెడ్డి సర్పంచ్ రవి , యాదాలంకాపల్లి హరి , పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనంత కు విచ్చేసిన జొయా లుక్కాస్ గోల్డ్ ఎండీ సీఈవో జోయా ఆలుక్కాస్

**ఘన స్వాగతం పలికిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి,కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు**

**అనంతపురం ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** అనంతపురం పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల



ఆవరణంలో ఉన్న హెలిప్యాడ్ వద్ద ప్రత్యేక హెలికాప్టర్ లో దిగిన జోయా లుక్కస్ గ్రూప్ ఎండీ సీఈవో జాయ్ ఆలుక్కాస్ గారు మరియు గ్రూప్ ఆఫ్ డైరెక్టర్లు థామస్ ,రాజేష్ ,ఆంటోనీ హెన్రీ ,రాజేష్ కు ఘన స్వాగతం పలుకుతూ పుష్ప గుచ్చాం అందించి పల్లె బంగళాకు ఆహ్వానించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పి వి కే కే ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి వారి సతీమణి సౌభాగ్యరాణి కుటుంబ సభ్యులు . జోయా ఆలుక్కాస్ మరియు గ్రూప్ డైరెక్టర్లు కు పల్లె నివాసంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఆతిథ్యాన్ని వారు స్వీకరించారు.అనంతరం పల్లె కుటుంబ సభ్యులు జోయ లక్కాస్ గోల్డ్

## అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన...

# మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే

**స్త్రీ విద్యకు పాటుపడిన మహనీయుడు... ఆయన అడుగుజాడలే స్ఫూర్తిగామనమందరం పయనిద్దాం : జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**అన్నమయ్య బ్యూరో ఏప్రిల్ 11సూర్య న్యూస్ :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడలే స్ఫూర్తిగా పయనిద్దామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో... మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి కలెక్టర్, జేసి, డిఆర్ఓ, అధికారులు, వివిధ బిసి సంఘ నాయకులు ప్రతినిధులు పూలమాల, పుష్పాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.... కుల వివక్షత పై పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ప్రభుత్వపరంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. మహిళల అభ్యున్నతి కోసం స్త్రీ విద్యకు పాటుపడిన గొప్ప సంస్కర్త. స్వయంగా తన భార్యకు చదువు చెప్పించి, టీచర్ గా పని చేయించి బాలికల విద్యకు కృషి చేశారు. ఆ రోజుల్లో 1850-60 కాలంలోనే బాల్య వివాహాలను ఆయన వ్యతిరేకించారు. కానీ ఈ రోజుల్లో కూడా ఇంకా అక్కడక్కడా బాల్యవివాహాలు జరుగుతున్నాయి. ఆ మహనీయుని ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని బాల్యవివాహాల నిర్మూలనకు మనమందరం కృషి చేయాల్సిన బాధ్యత ఉంది. మనుషులందరూ సమానం... కుల పరంగా, మతపరంగా ఎటువంటి విభేదాలు ఉండకూడదని ఆ రోజుల్లోనే ఆయన తన ప్రవర్తన ద్వారా, కార్యక్రమాల ద్వారా సమాజంలో






అసమానతల నిర్మూలనకు కృషి చేశారు. అట్టడుగు వర్గాలు దోపిడీకి గురి కావడం, దుసంప్రదాయాలు, కుల, మత వర్గ విభేదాలు, దురాచారాలు పోవాలంటే చదువు ఒక్కటే మార్గమని గుర్తించి పత్రిక స్థాపించడం, పాఠశాల ప్రారంభించడం, చదువు చెప్పడం ద్వారా అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేశారు. బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మహిళా సాధికారత కొరకు ఆయన ఎనలేని కృషి చేశారు. తద్వారా మహాత్మ అనే బిరుదు పొందారు. రైతు ఎదుర్కొంటున్న దీనస్థితిని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన వ్యక్తి. ఆయన ఆశయాలను, విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి అట్టడుగు, వెనుకబడిన వర్గాల వారందరూ బాగా చదువుకొని, జీవితంలో మంచిగా ఎదిగి అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను, ఆదర్శాలను వివరించారు. అనంతరం బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి నిమిత్తం 707 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున... మొత్తంగా రూ.14.14 కోట్ల రాయితీ మెగా చెక్కును కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి సురేష్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్. జయసింహా, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు అందుకున్న

# బూదూరు శ్రీనివాస్

**ఆదోని(రూరల్ ) ఏప్రిల్11 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన బూదూరు శ్రీనివాస్ చిత్తూరు నగరంలో విజయం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చిత్తూర్ లో డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ జయంతి మరియు ఉగాది పురస్కరించుకొని వివిధ రంగాలలో పనిచేసిన సామాజిక సేవాకర్తలను గుర్తించి కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగరానికి చెందిన సోమల రాజు ఫౌండేషన్ అధినేత శివరాజు పిహెచ్డి వారు ఆంధ్ర,తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ వివిధ రాష్ట్రాలలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అలాగే ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ తరపున రాష్ట్ర మీడియా ప్రచార కార్యదర్శిగా ( కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా) జిల్లాలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలను తిరుగుతూ ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గత ఏడు సంవత్సరాలుగా పర్యటించడం జరిగినందువల్ల ఈ యొక్క అత్యుత్తమ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డుతో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర మీడియా ప్రచార కార్యదర్శి బూదురు శ్రీనివాసులు తెలిపారు.

## వక్ఫ్ బిల్లు కు వ్యతిరేకంగా

# ముస్లిం సోదరులు నిరసన


**గుంతకల్లు ఏప్రిల్ 11 సూర్య న్యూస్ :** వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ పామిడి పట్టణంలోని ముస్లిం సోదరులు శుక్రవారం ప్రార్థనలు ముగించుకొని ఖిల్లా మజీద్ నుంచి ఈద్గా మజీద్ వరకు జాతీయ జెండాలతో వక్ఫ్ బిల్లు పై వ్యతిరేక నినాదాలు చేస్తూ నిరసన ర్యాలిని చేపట్టారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం తీరుపై ముస్లిం మత పెద్దలు మండిపడ్డారు.వక్ఫ్ బిల్లు రద్దు చేయకపోతే నిరసనలు మరింత ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎందుకంటే ఎన్నికల సమయంలో అందరికీ న్యాయం చేస్తామని చెప్పి మతకల్లోహాలు సృష్టించిన కేంద్ర ప్రభుత్వంపై ఒక బోర్డు బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని లేదంటే దశలవారుగా ఉద్యమాలు చేపడతాం అందరూ కలిసికట్టుగా పని చేసి ఉంటేనే కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉంది ఇప్పుడు లేనిపోని ఆంక్షలు పెడుతూ మత కల్లోలాలకు సృష్టించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీకే రహీం, వెల్డింగ్ బాబా, కొండాపురం రఫీ , కరూర్ షాదిక్ వలి ,ఎర్రగుడి శాకీర్ , మరియు మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# పలు సేవా కార్యక్రమాలలో జయప్రద ఫౌండేషన్

**ఫౌండేషన్ చైర్మన్ టీడీ జనార్ధన్**

**జగ్గయ్యపేట ఏప్రిల్11 సూర్య న్యూస్ :** జయప్రద ఫౌండషన్ రాష్ట్ర వ్యాపితంగా పలు సేవాకార్యక్రమాలను జయప్రదంగా నిర్వహిస్తున్నట్లుగా జయప్రద ఫౌండేషన్ చైర్మన్ ,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ అన్నారు.ఈ నెల 13వ తేదీన జగ్గయ్యపేటలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లుగా జనార్ధన్ తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే స్ఫూర్తితో 2018 లో జయప్రద ఫౌండేషన్ స్థాపించామని, అప్పటినుండి రాష్ట్రంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు.ముఖ్యంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడంతోబాటు ,అవసరమైన ఆపరేషన్ చేసి ,మందులు,కళ్ళ జోళ్ళు కూడా ఉచితంగా అందజేసామని అన్నారు.ఈ నెల 13 వతేదీన జగ్గయ్యపేటలో జరగనున్న వైద్య శిబిరాన్ని ఈ ప్రాంతం వారు ఉపయోగించుకొని ఉచితంగా వైద్య సహాయం పొందవచ్చని సూచించారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కట్టా వెంకట నరసింహారావు,గింజుపల్లి రమేష్,మేక వెంకటేశ్వర్లు, చింతల సీతారామయ్య,వేగేశ్న గోపాల కృష్ణమూర్తి, వడ్లమూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# మధురపూడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారికి

**మొదటి నెల పదివేల రూపాయలు జీతాన్ని కంబాల శ్రీనివాసరావు అందజేత**

**తూర్పుగోదావరి /గోకవరం ఏప్రిల్ 11సూర్య న్యూస్:** కోరుకొండ మండలం మధురపూడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారికి మొదటి నెల పదివేల రూపాయలు జీతాన్ని కంబాల శ్రీనివాసరావు అందజేశారు. గత నెల 3వ తేదీన మధురపూడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు ఆలయానికి ధూప, దీప నైవేద్యాలు, ప్రతి నెల ఉచితంగా అందజేస్తామని, అలాగే ఆలయ పూజారికి ప్రతి నెల పదివేల రూపాయలు జీతం తానే అందజేస్తానని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ నెల మొదటి జీతాన్ని మధురపూడి బీజేపీ నాయకులు బత్తిన వీరాంజనేయులు, తిరుమల నాథుని సాయికి అందజేశారు. వారు గురువారం రాత్రి ఆలయం వద్ద పూజారికి అందజేశారు. కంబాల శ్రీనివాసరావు ఆలయాలకు, పేద ప్రజలకు చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బత్తిన త్రిమూర్తులు. కొనే రామకృష్ణ ఆకుల వీరన్న. మేడిశెట్టి బురన్న గణేశుల రాజు పాల్గొన్నారు.




## మండల అధికారులతో జరిగిన రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న

# శాసనసభ్యులు బత్తుల బలరాం

**తూర్పుగోదావరి/ రాజానగరం ఏప్రిల్ 11 సూర్య న్యూస్:** మండల ప్రజా పరిషత్ ఆఫీస్ లో శుక్రవారం మండల అధికారులతో జరిగిన రివ్యూ మీటింగ్లో పాల్గొని కీలక అంశాలపై అధికారులతో చర్చించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలను దృష్టి ఉంచుకొని గ్రామాల వారీగా అవసరాలు, మౌలిక సదుపాయాలతో ఒక సమగ్ర ప్రొఫైల్ (ప్రణాళిక) రూపొందించాలన్నారు. ఒక గ్రామానికి కావాల్సిన అన్ని రకాల అవసరాలు, మౌలిక వసతులు పక్కా ప్రణాళికతో అమలు చేయడానికి DPR/ Estimates తో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలోని అవసరాలను దశల వారీగా తీర్చడానికి సమగ్ర ప్రణాళిక అవసరం. అన్ని వసతులు కల్పించాలన్నదే నా ఆశయం అని తెలిపారు. ఇందుకు ముందుగానే అవసరాలు అన్నిగుర్తించి ప్రణాళిక బద్దంగా నిధులు సమకూర్చుకొని





ముందుకు వెళ్లాలని ఆయన నిశ్చయించారు. వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని ప్రజలకు త్రాగు నీరు సమస్య లేకుండా చూడాల్సిన భాద్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా తెలియజేసారు. వాటిలో ముఖ్యంగా అన్ని రకాల రోడ్లు:- గ్రామ అంతర్గత రోడ్లు, గ్రామం నుంచి గ్రామం రోడ్లు, గ్రామం నుంచి మండల రోడ్లు, మండలం నుంచి మండలం రోడ్లు పుంత రోడ్లుఅన్ని రకాల డ్రెయిన్లు- మైనర్ డ్రెయిన్లు, మేజర్ డ్రెయిన్లు కల్వర్టులు , వంతెనలునీటి సరఫరా - మైనర్ రిపేర్లు , మేజర్ రిపేర్లు విద్యుత్- విద్యుత్ స్థంబాలు పాడయినవి, విద్యుత్ స్థంబాలు కొత్తవి, ట్రాన్స్ ఫార్మర్లు రిపేర్లు, ట్రాన్స్ ఫార్మర్లు కొత్తవి, కొత్త సబ్ స్టేషన్ డంపింగ్ యార్డులు - ప్రస్తుతం ఉన్న వాటి రిపేర్లు, కొత్తవి గుర్తింపు శ్మశాన వాటిక లు అన్ని మతాలకు - ఉన్న వాటి అభివృద్ధి, కొత్త వాటి ప్రతిపాదనలు కమ్యూనిటీ హాల్స్,ఉన్న వాటి రిపేర్లు, అభివృద్ధి , కొత్త వాటి ప్రతిపాదన ఇలా పలు రకాల పనులపై సమీక్ష నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఈవోపీఆర్డి , ఆర్ డి, %డ%ఈఓ, ఏవో, జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.